


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 05-05-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 204 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఒడిశా ప్రభుత్వానికి

## ఏపీ తుఫాన్ సహాయం

- 2 లక్షల టార్పాలిన్లు, 200 యాంత్రిక రంపాలు
- 12 లక్షల మంచినీటి ప్యాకెట్లు సరఫరా
- విద్యుత్ స్తంభాల సరఫరాకు చర్యలు!



అమరావతి: ఫొని తుఫానుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒడిశాకు ఏపీ ప్రభుత్వం చేయూతను అందించింది. ఒడిశాకు 2 లక్షల టార్పాలిన్లు, 200 యాంత్రిక రంపాలను పంపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పటికే ఒడిశాకు 12 లక్షల తరువాయి 2లో..

### విభజన జరిగి ఐదేళ్లయినా

# సమస్యలలానే ఉన్నాయి

- ఒకరి కళ్లలో ఒకరూ చూసుకోలేని పరిస్థితి
- తెలుగు రాష్ట్రాల విభజనపై ప్రధాని కీలక వ్యాఖ్యలు



బీహార్: ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్ ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ విభజన విషయాన్ని ఆయన లేవనెత్తారు. వాజ్‌పేయి హయాంలో మూడు రాష్ట్రాల విభజన సాఫీగా జరిగిందని చెప్పారు. విభజన జరిగి ఐదేళ్లయినా సమస్యలు అలానే ఉన్నాయని తెలిపారు. రెండు రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడే ప్రజలే ఉన్నా ఇప్పటికీ ఒకరి కళ్లలో ఒకరు చూసుకోలేని పరిస్థితి ఉందని మోదీ స్పష్టం చేశారు.

కాగా 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు)ను ప్రవేశపెట్టింది. ఈ బిల్లును జనవరి 30న ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేసినా ఫిబ్రవరి మూడో వారంలో పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ (ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలు), ఆంధ్రప్రదేశ్ (అనంతపురం, చిత్తూరు, కడప, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు రాష్ట్రాలుగా విభజించవలసివచ్చింది. 2014 జూన్ 2న అధికారికంగా విభజన జరిగి రెండు కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి.

### తొలి విడత

## పరిషత్ పోరు ప్రచారానికి తెర

### ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్

హైదరాబాద్: తెలంగాణలో తొలి విడత జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం ముగిసింది. టీవీలు, రేడియోల్లోనూ ప్రచారం నిషేధిస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. తొలి విడత పోలింగ్ జరిగే ప్రాంతాల్లో స్థానికేతరులు ఉండ రాదని సూచించింది. ప్రచారం కోసం వచ్చిన స్థానికేతరులు ఆయా ప్రాంతాలను వదలి వెళ్లాలని ఆదేశించింది. ఈ నెల 6న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనుంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం పోలింగ్‌ను సాయంత్రం 4గంటల వరకే పరిమితం చేశారు.



తొలి విడతలో మొత్తం 2166 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయగా.. తరువాయి 2లో..

## విద్యార్థులకు నీట్ 'పరీక్ష'

### కఠినతరమైన నిబంధనలు




హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నీట్ కోసం దేశ వ్యాప్తంగా 15.19లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 80వేల మంది పోటీ పడుతున్నారు. తరువాయి 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సిద్ధం కావాలి

- కార్యకర్తలతో మమేకమౌదాం
- ఎందరో విలన్లను తట్టుకొని నిలబడ్డాం
- తెదేపా విజయంపై సందేహం లేదు
- మళ్లీ తెదేపా సర్కారే వస్తుందని సీఎం ధీమా



అమరావతి: ఈ ఎన్నికల సమయంలో ఎంతోమంది విలన్లను తట్టుకొని నిలబడ్డామని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో మళ్లీ తెదేపా ప్రభుత్వమే వస్తుందని నేతలకు స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికలపై అమరావతిలోని హ్యాపీ రిసార్ట్స్‌లో తెదేపా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ యంత్రాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెదేపాకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ అనేక కుట్రలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

**మనలాంటి పార్టీ దేశంలో ఎక్కడా లేదు!**

ఎన్నికలకు ముందు ప్రజలందరి అభిప్రాయాలూ తీసుకున్నాం. మన పార్టీకి వ్యతిరేకంగా ప్రత్యర్థులు పన్నిన కుట్రలను పోటాపోటీగా ఎదుర్కొన్నాం. కార్యకర్తలతో మమేకమయ్యే తరువాయి 2లో..

## పోస్టల్ బ్యాలెట్లను రిజిష్టరు పోస్టు ద్వారాపంపవచ్చు

- 22వ తేదీ నాటికి చేరాలి
- 23న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు
- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం: పోస్టల్ బ్యాలెట్లను రిజిష్టరు పోస్టు ద్వారా కూడా పంపవచ్చని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ స్పష్టంచేశారు. సాధారణ పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను పంపితే, అవి గమ్యానికి సక్రమంగా చేరుతాయా, లేదా అనే అనుమానం ఉన్నవారు. రిజిష్టరు పోస్టు ద్వారా కూడా తమకు పంపవచ్చున్నారు. మే 23వ తేదీ ఉదయం 8.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతున్నదని, ఈ లోపు పోస్టల్ బ్యాలెట్లు తమకు అందేలా పంపాల్సి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు రోజు ఉదయం 8.00 గంటల్లోపు అందే పోస్టల్ బ్యాలెట్లను లెక్కింపులోకి తీసుకుంటామని, తదుపరి అందే వాటిని లెక్కింపులోకి తీసుకోమని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ తెలిపారు.




## ఢిల్లీ సీఎంపై మరోసారి దాడి



న్యూఢిల్లీ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై మరోసారి దాడి జరిగింది. ప్రచారంలో భాగంగా ఢిల్లీలోని మోతీనగర్ రోడ్‌షోలో పాల్గొన్న కేజ్రీవాల్‌పై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేశాడు. రోడ్ షోలో మాట్లాడుతున్న కేజ్రీవాల్ వాహనంపైకి ఒక్కసారిగా దూసుకొచ్చి చెంప చెల్లుమనిపించాడు. దీంతో కేజ్రీవాల్‌తో ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది ఆ యువకుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.



# వేసవి శిక్షణా తరగతులు

విజయనగరం: స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత ,నృత్య కళాశాలలో ఈ నెల 6వ తేదీ నుండి 10 రోజులు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అను రాధా పరశురాం తెలిపారు. సంగీతం, నృత్యం, నీతి కథలు, తెలుగు పద్యాలు, చిత్రలేఖనం అంవాలపై ఈ తరగతులుం టాయని పేర్కొన్నారు. 10 ఏళ్ళ నుంచి 16 ఏళ మధ్య ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చని ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు తరగతులుంటాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 08922-223751 నెండరుకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ఈనెల 10న సామూహిక ఉపనయనాలు

విజయనగరం: స్థానిక రాజీవ్‌కాలనీలో ఉన్న గాయత్రీ భవనంలో ఈనెల 10వ తేదీన ఉదయం బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనములు నిర్వహిస్తున్నామని సంఘ అణధ్యక్ష, కార్యదర్శులు దవళ వెంకటరావు, నేమాని భద్రాద్రి రామం తెలియజేశారు. ఉపనయనాలు చేయించుకునే బ్రాహ్మణులు టి.ఎస్.ప్రకాశరావు చరవాణి 94402 55008 నెంబరు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# 7న అల్లూరి వర్ధంతి

విజయనగరం : స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి ఉత్సవాలు ఈనెల 7వ తేదీనప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# న్యాయవాదుల సంఘ ఎన్నికల నామినేషన్లు పూర్తి

విజయనగరం: స్థానిక న్యాయవాదుల సంఘ ఎన్నికలు ఈ నెల 10వ తేదీన జరగనున్న నేపధ్యంలో శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. అధ్యక్ష పదవికి బండారు సంజీవరావు, టి.వి.శ్రీనివాసరావు నామినేషన్లు దాఖలు చేశారు. కోశాధికారిగా గునాన రాంబాబు, కె.మల్లేశ్వరరావు నామినేషన్ వేయగా... ఉపాధ్యక్షత పదవికి కలిశెట్టి ఈశ్వరరావు, కార్యదర్శికి పి.బ్రహ్మాజీ, సంయుక్త కార్యదర్శికి వై.హరికృష్ణ, సంయుక్త కార్యదర్శికి (మహిళ) బి.రాణి, గ్రంథాలయ కార్యదర్శి పదవికియు.విరాజేష్‌లుమాత్రమే ఒక్కరు నామినేషన్లు వేశారు. అయితే వీరి ఎన్నిక ఇంకా ఏకగ్రావం అయినట్లు ప్రకటించలేదు. నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 6వ తేదీన జరగనున్నందున తుది జాబితా వెల్లడిచేస్తామని ఎన్నికల అధికారులు సి.హెచ్.దామోదర్‌రావు, వి.సతీష్, బి.కార్తీక్ తెలిపారు.

## అంగన్‌వాడీ వర్కర్ల
# వేసవి శెలవుల్లో మార్పు

విజయనగరం : అంగన్‌వాడీ వర్కర్ల, సహాయకులకువేసవి శెలవుల్లో మార్పు చేయడంజరిగిందని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.పద్మావతి తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లకు మే 1వ తేదీ నుండి 15 వ తేదీ బదులుగా మే 16 నుంచి 31వ తేదీ వరకు, సహాయకులకు మే16 నుంచి బదులు మే 1 నుంచి 15వ తేదీ వరకువేసవి శెలవులు మంజూరు చేశామని తెలిపారు.

# బాలికలకు సైకిళ్లు సిద్ధం

యలమంచిలి రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుచున్న బాలికలకు ఉచితంగా పంపిణీ చేయడానికి సైకిళ్లు సిద్ధం చేస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి మాసంలో పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ గుత్తేదారు సకాలంలో వాటిని సమకూర్చలేదు. అవెంటనే ఎన్నికల నియమావళి అడ్డంకి రావడంతో పంపిణీ ఆలస్యమైంది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సైకిళ్లు పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలిలో గుత్తేదారు సైకిళ్ల విడి భాగాలను బిగించి మండల కేంద్రాలకు ఆటోల్లో తరలిస్తున్నారు. యలమంచిలి మండలంలో 10 పాఠశాలల్లో మొత్తం 698 మంది విద్యార్థినులు 8,9 తరగతులు చదివే వారు ఉన్నారని, వారికి అందజేస్తామని మండల విద్యాశాఖాధికారి ఎంఎస్ఎన్.మూర్తి తెలిపారు.

# నేటి నుంచి సుపథ శిక్షణ

నర్సీపట్నం : నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్లో ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు సుపథ వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ప్రాంతీయ పర్యవేక్షకులు వైవి.రమణ తెలిపారు. ఉదయం ఆరు నుంచి పదిన్నర గంటల వరకు శిక్షణ ఉంటుందని వివరించారు. ఆరు గంటలకు వేదసూక్తులు, ఏడు గంటలకు యోగాసనాలు, ఆరోగ్య విద్య, ఎనిమిది గంటలకు తెలుగు నేర్చుకుందాం, పద్య పఠన కార్యక్రమాలు, తొమ్మిది గంటల నుంచి నీతి కథలు, మన విలువలు కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భారతీయ సంప్రదాయాల పరిరక్షణ, మాతృభాషపై మక్కువ పెంచడం లక్ష్యంగా సంస్థ ఈ శిక్షణ ఇస్తోందన్నారు.

# 14న నర్సీపట్నం మండల సమావేశం

నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 14న జరగనుందని ఎంపిడిఓ సిహెచ్.చినబాబు తెలిపారు. 14న ఉదయం 11గంటలకు ఎంపిపి సుకల రమణమ్మ అధ్యక్షతన ప్రారంభం కానుందన్నారు. విధిగా ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. గైర్హాజరైన అధికారుల పేర్లు కలెక్టర్‌కు నివేదించనున్నట్లు చెప్పారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలోని ధర్మవరం వీధిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి జనసేన నాయకుడు సుందరపు సతీష్‌కుమార్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను రూ.2లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను, లవుడు లోవరాజు, కొరారు నరేష్, బాబ్జి, ప్రకాష్, రాజు, సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో సమయపాలన పాటించండి

## వాటర్ వర్క్స్ సిబ్బందికి సూచించిన కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : నీటి సరఫరాలో సమయ పాలన పాటిస్తూ అన్ని వార్డుల్లో ప్రతీ మూడు రోజులకు ఒకసారి ఖచ్చితంగా కొళాయిలు ద్వారా నీటి సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ వాటర్ వర్క్స్ సిబ్బందికి సూచించారు. శనివారం కొత్తపేట వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఏ సమయంలో ఏ వార్డుకు నీటి సరఫరా చేస్తున్నారో రికార్డును పరిశీలించారు. అలాగే ప్రతీ రోజు ట్యాంకర్లు ఉదయం 5.30 గంటలకు ట్యాంక్ నుండి బయలుదేరాలని సూచించారు. పట్టణంలో లీక్‌లు లేకుండా చూడాలని ఆదేశించారు. మరో వారం రోజుల్లో తోటపల్లి నీరు గడిగెడ్డకు చేరుకుంటుందని తద్వారా పట్టణంలో ప్రస్తుతం ఇస్తున్న ప్రకారం నీరు సరఫరా చేయడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు గ్రూప్-2 టెస్ట్‌కు
# సకాలంలో హాజరుకండి: కలెక్టర్

విజయనగరం : ఎపిపిఎస్‌సి గ్రూప్-2 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్ ఈనెల 5 తేదీన జరగనున్న దృష్ట్యా అభ్యర్థులకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జవహర్‌లాల్ తెలిపారు. సూచించిన నిబంధనల ప్రకారం ఇతర సమాచారానికి 098 22-276713, 9490365201, 90145 50855, 9014550915 నెంబర్లును సంప్రదిచ్చవచ్చని ఆయన తెలిపారు.

# ఘనంగా నూకాలమ్మ పండుగ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రోలుగుంట : రోలు గుంట మండలం కె.అడ్డ సరం నూకాలమ్మ వారి పండగ అమ్మవారి పండ గను శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. అడ్డసరంలో గల నూకల తల్లి పండగ ప్రతి గంధ అమావాస్యకు నిర్వహిస్తూ ఉంటారు. చుట్టు పక్కల గ్రామాల నుండి దిబ్బల పాలెం, అడ్డసరం, కళ్యాణ కొత్తూరు, నంది పురం, కొత్తకోట, కంచు గుమ్మల, భోగాపురం తదితర గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పండగ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

అమ్మవారిని ఊరేగింపుగా గ్రామంలో తిప్పి అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెల్లంకి మోది నాయుడు, స్థానిక నాయకులు సిహెచ్.సత్యనారాయణ, కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కుస్తీ క్రీడల్లో గిరిజన విద్యార్థులకు శిక్షణ

కొయ్యూరు : కుస్తీ క్రీడల్లో గిరిజన విద్యార్థులకు కొయ్యూరులో శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఏజెన్సీలోని పదకొండు మండలాలకు చెందిన 50 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై కోచ్ అంబటి నూకరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. పాడేరు ఐటిడిఎ పిఒ ఆదేశాల మేరకు గిరిజన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఈ శిభిరం ఏర్పాటైంది. ఇందుకు ఈ క్రీడలో ప్రావీణ్యం ఉన్న కొయ్యూరు గిరిజన సంక్షేమ శాఖ కేంద్రీకృత ఆశ్రమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌ను కోచ్‌గా నియమించారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ క్రీడా సమన్వయకర్త సింహాచలం, కోచ్ నూకరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని మండలాల నుంచి 25 మంది బాలికలు, 25 మంది బాలురకు ఈ నెల 30 వరకు శిక్షణ ఇస్తామన్నారు.

శిక్షణ పొందే విద్యార్థులకు ఉచిత భోజన, వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. గత విద్యా సంవత్సరంలో ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినట్టు కోచ్ వివరించారు.

# భూసార పరీక్షలు తప్పనిసరి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మధుసూధనరావు

గొలుగొండ : ప్రతీ రైతు తమ తమ భూములకు పంట వేసే ముందు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని వ్యవసాయాధికారి టి.మధుసూధనరావు సూచించారు. శుక్రవారం పాకలపాడు గ్రామంలో వ్యవసాయ గ్రామ కార్యాచరణ ప్రణాళికపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కావున ప్రతీ ఒక్క తమ భూములను భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం చిటికెల లక్ష్మికిశోర్, రైతులు పాల్గొన్నారు.

ఆలస్యమైంది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సైకిళ్లు పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నియోజక వర్గ కేంద్రమైన యల మంచిలిలో గుత్తేదారు సైకిళ్ల విడి భాగాలను బిగించి మండల కేంద్రాలకు ఆటోల్లో తరలిస్తున్నారు.

యలమంచిలి మండ లంలో 10 పాఠశాలల్లో మొత్తం 698 మంది విద్యార్థినులు 8,9 తరగతులు చదివే వారు ఉన్నారని, వారికి అందజేస్తామని మండల విద్యాశాఖాధికారి ఎంఎస్ఎన్.మూర్తి తెలిపారు.

# దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

రావికమతం : వేసవిలో దొంగతనాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లల్లో బంగారు ఆభరణాలు, నగదు వంటి వాటిని భద్రపర్చుకోవాలని కొత్తకోట పోలీసులు ముందస్తుగా గ్రామాల్లో విస్తృతంగా మైక్ ప్రచారం చేస్తున్నారు. కొత్తకోట ఎస్సై శేఖరం ఆధ్వర్యంలో పోలీసులు పలు గ్రామాల్లో పోలీసు వాహనానికి లౌడ్ స్పీకర్ అమర్చి మైక్ ద్వారా దొంగతనాలపై ప్రజలను అప్రమత్తంగా చేస్తూ ప్రచారం చేశారు. అలాగే ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడి కూలీలకు చోరీలపై తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమా చారం ఇవ్వాలన్నారు. వేసవి కాలంలో దొంగ తనాలు అధికంగా జరుగుతాయని, ఆరు బయట, దాబాలపై నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరి మీదనైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఒడిశా ప్రభుత్వానికి ఏపీ తుఫాన్ సహాయం

మంచినీటి ప్యాకెట్లు ఏపీ ప్రభుత్వం పంపించింది. ఒడిశా సీఎస్‌తో ఏపీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం మాట్లాడారు. ఒడిశాలో లక్షకుపైగా విద్యుత్ స్తంభాలు విరిగిపడినట్లు అంచనా వేస్తున్నారు. ఈ తరుణంలో విద్యుత్ స్తంభాలను కూడా పంపించాలని ఏపీ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కూడా ఫోని ప్రభావం బాగానే ఉంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో రూ.58 కోట్ల నష్టం జరిగినట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పునరావాస కేంద్రాల్లో 70 వేల మందికి ఆహారం సరఫరా చేసినట్లు, రాష్ట్రంలో తుఫాన్ నష్టంపై కేంద్రానికి వివరాలు పంపిస్తామని ఏపీ సీఎస్ పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో దెబ్బతిన్న అన్ని సెల్ టవర్లు పునరుద్ధరణ చేస్తామని, 24 గంట్లోపే 218 సెల్‌టవర్లను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు నీట్ 'పరీక్ష'

హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రాత పరీక్ష ఉటుంది. మధ్యాహ్నం 12గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు నుంచే లోనికి ప్రవేశం నిలిపివేస్తారు. ఒకటిన్నర తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకేంద్రంలోకి అనుమతి ఉండదని సీబీఎస్ పేర్కొంది. అభ్యర్థులకు పలు కఠినమైన నియమ నిబంధనలను సీబీఎస్ఈ అమలు చేస్తోంది. పొడుగు చేతుల చొక్కాలు, బూట్లు, ఎత్తు మడమల చెప్పులు, చేతి గడియారాలు, ఆభరణాలు ధరించవద్దని.. మంచినీళ్ల సీసా, పెన్ను, పెన్సిల్, స్కేలు, క్యాలిక్కులేటర్, ప్యాడ్, ఎరేజర్‌కు కూడా అనుమతిలేదని స్పష్టం చేసింది. పరీక్షకు అవసరమైన అన్ని వస్తువులు తామే ఇస్తామని సీబీఎస్ఈ పేర్కొంది. పరీక్షా కేంద్రాల వద్ద వస్తువులను భద్రపరిచేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయబోమని, అనుమతిలేని వస్తువులను ముందుగానే నివారించాలని సీబీఎస్ఈ పేర్కొంది.

# తొలి విడత పరిషత్ పోరు ప్రచారానికి తెర

69 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 2097 స్థానాల్లో సోమవారం పోలింగ్ నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ విడతలో 197 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో ఒక్కో జడ్పీటీసీ స్థానం ఏకగ్రీవమయ్యాయి. దీంతో 195 జడ్పీటీసీ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సిద్ధం కావాలి

తెదేపాలాంటి పార్టీ దేశంలో ఎక్కడా లేదు. రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టాలని మోదీ ప్రయత్నాలన్నీ చేశారు. తెదేపాకు ఏదోలా నష్టం కలిగించాలనేదే భాజపా ధ్యేయం. తెదేపాకు నష్టం కల్గించేందుకు కేసీఆర్ కూడా ప్రయత్నించారు. రాష్ట్రంలో జగన్ కుట్రలకు మోదీ, కేసీఆర్ కుతంత్రాలు తోడయ్యాయి. ఎందరు ఇబ్బందులు పెట్టినా ప్రజలు తెదేపా వెంటే ఉన్నారు. ప్రమాణాలు, ముహూర్తాలు, మంత్రి పదవులంటూ వస్తోన్న వార్తలన్నీ మైండ్‌గేమ్‌లో భాగమే. రాష్ట్రంలో ఓటింగ్ శాతం తగ్గించేందుకు కుట్రలు పన్నారు. ఆ కుట్రలు తెలిసే ఓటింగ్‌కు తరలిరావాలని ప్రజలకు నేను పిలుపునిచ్చాను. రాష్ట్రంలో తెదేపా విజయంపై సందేహం లేదు. సీట్లు, ఆధిక్యతపైనే దృష్టి ఉంది. భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికలోనూ తెదేపానే గెలవాలి. నేను వాస్తవికత ప్రాతిపదికగానే మాట్లాడతా. పనిచేస్తా అని చంద్రబాబు అన్నారు.

తొలి దశలో ఎన్నికలతో మేలే జరిగింది!

రాష్ట్రంలో తొలి దశలోనే ఎన్నికలు పెట్టడం తెదేపాకు మేలు చేసింది. ఓటర్లు ఏపీకి రాకుండా కేసీఆర్ కుట్రలు పన్నారు. ఓటర్లు ఓటు వేయకుండా అనేక ప్రయత్నాలు చేశారు. సొంత వాహనాల్లో వచ్చి మరీ పట్టుదలతో ఓటర్లు ఓట్లు వేసి వెళ్లారు. ఎన్నికల్లో అనేక మంది విలన్లను తట్టుకుని నిలబడ్డాం. తెలంగాణ కంటే మన ఆంధ్రప్రదేశ్ అనేక రంగాల్లో ముందుంది. అధికారుల్లో చీలిక తెచ్చే ప్రయత్నాలు మంచివి కాదు. రాష్ట్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలనేదే నా సంకల్పం అని చెప్పారు.

# ఐదు అంచెల తనిఖీ తర్వాతే పదిఫలితాలు!

## విద్యార్థులు ఆందోళన చెందొద్దని కమిషనర్ విజ్ఞప్తి

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి ఫలితాలు వెల్లడికి ముందు ఐదు అంచెల్లో వివరాలను తనిఖీ చేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే పదో తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం పూర్తయిందని స్పష్టంచేశారు. ఫలితాల వెల్లడిలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఫలితాల వెల్లడిలో ఆలస్యమైనా.. కచ్చితత్వంతో ఫలితా ఇస్తామని చెప్పారు. ముందు జాగ్రత్తగా కొన్ని జవాబు పత్రాలు పునఃపరిశీలన చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు నేరుగా ఫిర్యాదు చేసేలా ఆన్‌లైన్‌లో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఒక సబ్జెక్టులో అధిక మార్కులు వచ్చి వేరే సబ్జెక్టులో ఫెయిల్ అయితే మరోసారి చెక్ చేయనున్నట్టు స్పష్టంచేశారు. ఫలితాలు ప్రకటించిన వెంటనే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో పూర్తి వివరాలు ఉంచుతామన్నారు. విద్యార్థి పేరు, గ్రేడ్ ఏంటి? సబ్జెక్టుల వారీగా ఫలితాలను అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో తమ సమస్యలను తెలిపితే తమకు చేరినట్టు అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా వస్తుందన్నారు. ప్రతి విద్యార్థికీ వచ్చిన మార్కులు, గ్రేడ్‌లు ఒకటికి రెండుసార్లు సరిచూసుకున్నాకే ఫలితాలు ప్రకటించనున్నట్టు చెప్పారు. ఎవరికైనా సున్నా మార్కులు వచ్చినట్టు తెలిస్తే అది కరెక్టా, కాదా.. అనేది వెరిఫై చేస్తామని చెప్పారు. ఎవరైనా ఆబ్‌సెంట్ అయితే అది వాస్తవమా? కాదా.. అని పరిశీలిస్తామని.. అలాగే, ఓ సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చి మిగతా సబ్జెక్టుల్లో ఎక్కువ వస్తే.. తక్కువ మార్కులు వచ్చిన విషయం వాస్తవమా కాదా.. అనేది కూడా చూస్తామని చెప్పారు. అన్ని అంశాలనూ ధ్రువీకరించాకే ఫలితాలు విడుదల చేస్తామన్నారు. అందువల్ల ఏ విద్యార్థీ, తల్లిదండ్రులు తమ ఫలితాలు సక్రమంగా వస్తాయో లేదోనని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ఈ ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయం!

## - సైన్యాన్ని అవమానిస్తున్నారు - మోదీపై రాహుల్ విమర్శ

దిల్లీ: ఈ ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని.. మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా శనివారం దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన భాజపా, మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జీఎస్టీతో చిన్న వ్యాపార సంస్థలు కుదేలయ్యాయన్నారు. నోట్ల రద్దు లాంటి అనాలోచిత నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడిందన్నారు. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోదీ అధికారంలోకి వచ్చిన తరవాత ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఉద్యోగాల విషయంలో ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. తనతో చర్చకు ఎన్నిసార్లు ఆహ్వానించినా.. మోదీకి అందుకు సమయమే లభించడం లేదని విమర్శించారు. అవినీతి, నిరుద్యోగం, రైతాంగ సంక్షోభంపై చర్చించడానికి కేవలం 10 నిమిషాలు కేటాయించాలని.. అందుకు అనిల్ అంబానీ ఇంట్లో కాకుండా వేదిక ఎక్కడ ఏర్పాటు చేసినా తాను సిద్ధమేనన్నారు. త్రివిధ దళాలు తన సొంత ఆస్తులు కాదన్న విషయాన్ని నరేంద్ర మోదీ గుర్తుంచుకోవాలన్నారు. యూపీఏ హయాంలో జరిగిన మెరుపుదాడుల్ని మోదీ.. వీడియో గేమ్స్‌గా అభివర్ణించడం సైన్యాన్ని అవమానించడమేనన్నారు. ఐదేళ్ల పాలనలో మోదీ ఒక్కసారి కూడా మీడియా సమావేశం నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు.

చౌకీదార్ ఛోర్ హై అన్న వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని ప్రస్తావిస్తూ.. సుప్రీంకోర్టుకు ఆపాదిస్తూ చేసిన వ్యాఖ్యలకు మాత్రమే తాను క్షమాపణలు చెప్పానని.. మోదీకో లేదా భాజపాకో కాదని రాహుల్ వివరించారు. అలాగే చౌకీదార్ ఛోర్ హై అన్న నినాదం మాత్రం కొనసాగుతుందన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ అజార్‌పై మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఉగ్రవాదానికి తలొగ్గి అతణ్ని విడుదల చేసింది భాజపాయే అని గుర్తుచేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో నాయకులు రూపొందించిన పత్రం కాదని.. అది ప్రజల గళాన్ని వినిపిస్తోందని వ్యాఖ్యానించారు. రైతులను సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రత్యేక పథకాలు రూపొందించామన్నారు. నరేంద్ర మోదీ హయాంలో కుదేలైన దేశ ఆర్థిక రంగం కనీస ఆదాయ పథకం న్యాయ్‌తో ఊపందుకుంటుందన్నారు. రఫేల్ ఒప్పందానికి సంబంధించి బహిర్గతమయిన పత్రాలు ప్రధానమంత్రి కార్యాలయ జోక్యాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు.

## పరీక్షల విభాగాల పరిశీలన

- సిబ్బందికి పలు సూచనలు
- వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం: పరీక్షల విభాగాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. పరీక్షల విభాగంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది విధులను గమనించారు. సర్టిఫికేట్ల జారీ, ముద్రణ, తయారీ తదితర విభాగాలు ఆయన పరివీలించారు. పరీక్షల విభాగంలో అవలంభిస్తున్న నూతన సాంకేతిక విధానాలను గమనించారు.

సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది నిత్యం తమ హాజరు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.వెంకట రావు, వి.మధుసూధన్, పరీక్షల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి నెల పండగ



భీమునిపట్నం : శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గ్రామ దేవత జాతర మహోత్సవములో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం . నెల పండుగ ఘనంగా నిర్వించారు ఉదయం నుంచి పులివే షాలు గ్రామ పుర వీధుల్లో తిరిగి అలరించాయి సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వ హించా రు. అలాగే పండుగ చక్కగా నిర్వ హించడానికి సహకరించిన దాతలకు మరియు అధికారులకు వాలంటీర్లకు గంటస్తంభం స్టేజి వద్ద జ్ఞాపికలు అందజేసారు సాంస్కృతిక కార్యక్రమాలను పుర్రప్రజలు, దాతలు, ఆలయ పూజారులు మరియు ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో పండగ ఘనంగా

జరి గింది . కమి టి అధ్యక్షులు కదిరి జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్యరాజు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కార్యదర్శి పి. యోగి, కోశాధికారి పి. ఎర్ర య్య రెడ్డి , ఆర్ నరసింగరావు, పి. మధు , భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా. నూకరాజు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 17న వీసీసీఐ పురస్కారాల ప్రదానం

## 15 లోగా దరఖాస్తుల ఆహ్వానం




విశాఖపట్నం : వివిధ వ్యాపార, వాణిజ్య పరిశ్రమ వృత్తి రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు వైజాగ్ పట్నం చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అవార్డులను అందించనున్నట్లు విసిసిఐ అధ్యక్షులు డి వి రాజు తెలిపారు సిరిపురం దత్త ఐలాండ్ చాంబర్స్ కామర్స్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవార్డు ప్రధానం వివరాలను వెల్లడించారు. బీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డులు ఇండస్ట్రీ ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ,సీఫుడ్స్ ఫార్మా లాజిస్టిక్స్ రంగాల్లో నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. అయిదు వ్యాపార రంగాల్లో పధ్నాలుగు క్యాటగిరిల్లో అందించబడతాయని ఈ అవార్డులు యొక్క అన్ని క్యాటగిరీలకు విసిసిఐ సభ్యులు ఇతరులు కూడా పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ అవార్డులపై దరఖాస్తులు చేసుకొనుటకు అర్హులు సంస్థ గత మూడు సంవత్సరాలుగా విశాఖ జిల్లాలో నిరంతరంగా పనిచేస్తూ ఉండాలని, అలాగే సంస్థ తయారు చేసిన ఉత్పత్తి సామాజికంగా పనికిరానిదిగా లేదా ఆరోగ్యానికి హాని కలిగించేది అయి ఉండరాదన్నారు.సంస్థ లేదా కంపెనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లేదా దేశం యొక్క చట్టపరమైన నియమావళికి అనుగుణంగా ఉండాలని వెల్లడించారు . వివిధ క్యాటగిరీల పరిధిలో అందిన దరఖాస్తులను స్వతంత్రులైన ఐదుగురు సభ్యుల న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేస్తారని తెలియజేశారు. ఈ అవార్డుల కొరకు మే 15 తేదీలోగా విసిసిఐ కార్యాలయంకు అందజేయాలని చెప్పారు మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0891 2502154 ను సంప్రదించాలని కోరారు. బీసీసీఐ అవార్డుల జూన్ 17న పురస్కారాల ఉత్సవంలో అందజేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో వి సీసీఐ అవార్డు కమిటీ చైర్మన్ కె మల్లికార్జున్ రావు ( కంకటాల మల్లిక్) , కార్యదర్శి జి. వీరమోహన్, వి సి సి ఐ డైరెక్టర్ రవి గోడే పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడిన ఐదుగురు అరెస్ట్



మధురవాడ : మహా విశాఖ నార్త్ డివిజన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు, మరో ముగ్గురిని జువైనల్ హోమ్ కి తరలించారు, భీమిలి, ఆనందపురం, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న వీరి నుంచి సుమారు ఏడున్నర తులాల బంగారం మూడు వేల నగదు మరియు హోమ్ అప్లయెన్సెస్ ను స్వాధీనం చేసుకొన్నారు , పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో క్రైమ్ ఏ డి సి పి సురేష్ బాబు అందించిన వివరాల ప్రకారం పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దుకాణాల్లో చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యుల ను అరెస్ట్ చేసారు అందులో ముగ్గురు మైనర బాలులను ఉండడంతో జువైనల్ హోంకి తరలించి చోరీ సొత్తును రికవరీ చేశారు అలాగే భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణం చేస్తున్న మహిళ నుంచి హ్యాండ్ బ్యాగ్ చోరీ కేసులో ఏసు మని అనే మహిళను అరెస్ట్ చేసి మూడున్నర తులాల బంగారాన్ని రికవరీ చేశామన్నారు, ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెలలో ఓ ఇంటిలో జరిగిన దొంగతనాన్ని పోలీసులు చాకచక్యంగా చేదించి ఇంట్లో పనిచేస్తున్న మహిళను అరెస్ట్ చేసి దొంగలించిన సొత్తును రికవరీ చేశామన్నారు అలాగే ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రశంసించారు, ఈ సందర్భంగా ఏ డి సి పి సురేష్ బాబు మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఊర్లకు వెళ్లేవాళ్లు తమ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్ర పరుచు కోవాలని, అదేవిధంగా పోలీసు యంత్రాంగం ఏర్పాటుచేసిన ఎల్ ఎచ్ ఎం ఎస్ (గామీ ) యాప్ ద్వారా ఇంటికి రక్షణ పొందవచ్చని దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు , ఆన్ లైన్ ద్వారా అనేక మోసాలు జరుగుతున్నాయని ప్రజల వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు కార్యక్రమంలో నార్త్ డివిజన్ ఎసిపి ఏ త్రినాధ రావు సిఐలు పి సూర్యనారాయణ, జి గోవిందరావు, ఎస్సైలు అప్పారావు, మధుసూదన్ రావు , సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరంలో స్టోరీ టెల్లింగ్, కబడ్డీ పోటీలు

సింహాచలం : 72 వ వార్డు పరిధి అడివివరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో 11 వరోజులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు లాయర్ రామకృష్ణ అధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు ఈ సందర్బంగా విద్యార్థులు తమకుతెలిసిన కథలను ఎంతో ఉత్సాహంగా చెప్పారు ఆకథలలోని నీతిని భావాన్ని మరియు చరిత్రవీరుల కథలను విద్యార్థులకు న్యాయవాది వివరించారు

అనంతరం ఎం చిన్నారావు అధ్వర్యంలో విద్యార్థినులకు కర్చీఫ్ ఆట, బాలురకు కబడ్డి ఆట ఆడించారు. ఈ సందర్బంగా గ్రంధాలయాదికారి పి వి ఎన్ రాజు మాట్లడుతూ వేసవి శిక్షణా శిబిరంలో శనివారం 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని, రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు.

## విశాఖలో ప్రప్రథమంగా 33వ జాతీయ చెస్ పోటీలు

డాబాగార్డెన్స్: విశాఖ మెట్రో పాలిటిన్ రీజియన్ డవలప్మెంట్ అథారిటీ జాతీయ స్థాయి చెస్ పోటీలు సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి విశాఖ పోర్టు చైర్మన్ ఎం. కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చెస్ పోటీలను ప్రారంభించారు. ఆయనతో పాటు వీఎంఆర్డీఎ చైర్మన్ బసంత్ కుమార్,జివిఎంసి కమిషనర్ హరినారాయణ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా విశాఖ డిస్టిక్ చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి ఆనందకుమార్ పి సుబ్బారెడ్డి, యాద్ కుమార్ మాట్లాడుతూ విశాఖ వి.ఎం.ఆర్.డి.ఏ. చిల్డ్రన్స్ అరీనా వేదికగా వచ్చే నెల 4 నుంచి 12 వరకు 9 రోజుల పాటు 33వ నేషనల్ అండర్- 13 ఓపెన్ అండ్ గర్ల్స్ చెస్ చాంపియన్ షిప్-2019 పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. విశాఖ పట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో , ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్,ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్త సారధ్యంలో ఈ చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వ, శాప్ ఆర్థిక సహాయాన్ని అందజేయనుందని తెలిపారు. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 400 మంది చెస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. ఈ పోటీల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు కూడా పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సావనీర్ ను మూడువేల కాపీలతో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు మొత్తం 11 రౌండ్ల లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల కోసం 25 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు బయ్యా శ్రీనివాస్రావు, చీఫ్ కో-ఆర్డినేటర్ జి.ఎస్.ఆర్.అరుణ్ కుమార్, కోశాధికారి ఎం.రాజేష్, జాయింట్ సెక్రటరీ కిరణ్ కుమార్, ప్రతినిధి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ త్యాగరాజస్వామి జయంతోత్సవం




విశాఖపట్నం : త్యాగరాజస్వామి 252వ జయంతి వేడుకలు నగరంలో సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్ లో ఘనంగా జరిగాయి.హంస అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఎంఆర్ డి ఏ చైర్మన్ పి. బసంతకుమార్ హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా నాద స్వర సహితంగా శ్రీ త్యాగరాజ స్వామివారి చిత్రపటాన్ని ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవం జరిగింది. తదుపరి నాగాంజలి కార్యక్రమానికి నాందిగా జంత్ర సమ్మేళనం దీనిలో ఆరు విణలు ఆరు మృదంగము, మోర్సింగ్ కళాకారులు పాల్గొని హంసధ్వని రాగంలో రఘుకుల కీర్తన సుపోషణి రాగంలో రమించు వారెవరూరా కీర్తనలను వాయిద్యాలపై వాయించి శ్రోతలను రంజింపజేశారు. ఆరభి రాగంలో ఓ రామ ఓ రామ అనే త్యాగరాజ దివ్యనామ కీర్తనను కళాకారులు విద్యార్థులు శ్రోతలు కలిపి బృందగానం చేశారు. నగరంలోని ఆరు సంగీత సంస్థలకు చెందిన అరవై మంది విద్యార్థులు ఆరు బృందాలుగా మొత్తం ఇరవై అయిదు త్యాగరాజు కీర్తలను గానం చేశారు. హంస అకాడమీ శ్రీ ద్వారం మ్యూజిక్ అకాడమీ బీవీకే కళాశాల విజిఆర్ మ్యూజిక్ అకాడమి వీకే మ్యూజిక్ అకాడమీ రామవరపు విజయలక్ష్మి స్కూల్ ఆఫ్ కర్నాటక మ్యూజిక్ త్యాగరాజ కీర్తనలలో వివిధ కోణాలు స్మరిస్తూ వ్యాఖ్యానంతో పాటు ఒక్కొక్క బృందము కీర్తనలను గానం చేశారు. నగరంలోని ప్రసిద్ధ కళాకారులు విద్వాంసులు కలిపి స్టే రాగంలో గీతార్థం అనే కీర్తనని ఆలపించి మంగళంతొ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్పీసీఎల్ విశాఖ మ్యూజిక్ అకాడమీ ఎస్వీఎన్, ఎస్ ఎస్ చారిట్రబుల్ ట్రస్ట్ పలు సంస్థలు సహాయ సహకారాలందించాలని హంస అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎంవి జెఎం రామ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వి ఎం ఆర్ డి ఎ, కమిషనర్, పి బసంత్ కుమార్, ఐఏఎస్ తో పాటు ఎస్బీఐ డీజీఎం ఎంబి దివాకర్, న్యాయవాది కేవీ రామమూర్తి అతిథులుగా పాల్గొన్నారు.

## అరకు రోడ్డు విస్తరణలో అవకతవకలు..



అరకులోయ : ఎట్టకేలకు అరకులోయ టౌన్ షిప్ రోడ్డు విస్తరణ చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం 15 కోట్ల 24 లక్షల రు.లు వరం కురిపిస్తే రోడ్డు పని చేయిస్తున్న కాంట్రాక్ట్ మాత్రం కాసులకు కక్కుర్తి పడి 11 మీటర్లు రోడ్డు వెడల్పు చెయ్యల్సి ఉండగా కేవలం 5 మీటర్ల లోపే తగ్గించి రోడ్డు పనులు చేయిస్తూండడం వలన పలువురు స్థానికులు ఈ రోడ్డు పనుల్లో అవక తవకలు జరుగుతున్నాయని ఆరో పీస్తున్నారు.టౌన్ షిప్ ప్రాంతం బయట రోడ్డు వెడల్పుగా త్రవ్విస్తూ టౌన్ షిప్ బజార్ లో వచేసరికి వెడల్పు తగ్గించి తవ్విస్తుండడంతో స్థల సంబందిత వారి దగ్గర కాంట్రాక్ట్ ముడుపులు పుచుకున్నారని పలువురు స్థానికుల ఆరోపణ.స్థానికులు అంటున్నారు,స్థానిక అర్ ఐ.టి.ఐ జంక్షన్ నుండి యండపల్లివలస వరకు రోడ్డు విస్తరణ బాగనే ఉంది కాని టౌన్లో షిప్ బజార్ లో రోడ్డు విస్తరణ తగ్గించేయడం వల్ల పలువురు స్థానికులకు ఎన్నో సందేహాలతో అనుమానం వ్యక్తం అవుతూనే ఉంది.దీనిపై సంబందిత జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు స్థానికులు అంటున్నారు.

## ఘనంగా దిలీప్ జన్మదినవేడుకలు



అనకాపల్లి .. వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ షష్టిపూర్తి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దిలీప్ కుమార్ 60వ జన్మదినం సందర్భంగా అభిమానులు ఈ వేడుకలను తుమ్మపాల బంగార్రాజు కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అనకాపల్లి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సత్యవతి, వైసీపీ అనకాపల్లి అసెంబ్లీ నియోజవర్గం అభ్యర్థి గుడివాడ అమర్నాధ్, పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు దాడి రత్నాకర్, వైద్యులు డాక్టర్ విష్ణుమూర్తి, మళ్ల బుల్లిబాబు, పట్టణ వైసీపీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పలక రవి, తదితరులు పాల్గొని షష్టిపూర్తి వేడుకలను జయప్రదం చేసారు. దిలీప్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. దిలీప్ దంపతులతో కేక్ కట్ చేయించారు. మిఠాయిలు పంపిణీ చేసారు. నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావడంతో కళ్యాణ మండపం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి రమణఅప్పారావు, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, శ్రీధర్రాజు, నగిశెట్టి గణేష్, కొణతాల మురళీ, బొడ్డేడ శివ, పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం అందించాలి

కర్నూలు: మాత్ృ మరణాలపై డీఎంహెచ్వో జేవీవీ ఆర్కే ప్రసాద్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా.రామక ృష్ణ, ఆసుపత్రి పర్యవేక్షకులు డా.చంద్రశేఖర్తో కలిసి శుక్రవారం సమీక్షించారు. నగరంలోని పెద్దాస్పత్రిలో ఆసుపత్రి పర్యవేక్షకుల ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. 2018-19 సంవత్సరానికి 41 మాత ృ మరణాలు జరగడంపై చర్చించారు. మాతాశిశు మరణాల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది గర్భిణులకు అవగాహన కల్పించడం, ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడడం.. రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి మంచి పౌష్టికాహారం అందేలా చూడాలని నిర్ణయించారు.

# బిన్రహిత - పరిశుభ్రజోన్గా రెండవ జోన్ను తీర్చిదిద్దండి

- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : డస్ట్బిన్, డంపర్బిన్రహిత పరిశుభ్ర జోన్గా రెండవజోన్ను తీర్చిదిద్దాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా రెండవజోన్ 8వ వార్డు యం.వి.పి రైతుబజార్ ప్రాంతంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపర్బిన్లు తొలగించినప్పటికీ ఓపెన్ పాయిమట్స్ లేకుండా చూడాలని పేర్కొన్నారు. వీధులను పరిశుభ్రం చేసి, కాలువలలో మురుగు తొలగించాలని కోరారు. దోమల ఉత్పత్తి, వ్యాప్తికి అవకాశం లేకుండా పారిశుధ్యం నిర్వహించాలని ఆదేశించారు.

వీధులలో పందులు సంచరిస్తూన్నాయని, కాలువలు పొంగుతున్నాయని స్థానిక మహిళలు ఫిర్యాదు చేయగా వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. టి.టి.డి కళ్యాణ మండపం, యం.వి.పి రైతుబజార్, మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంతాలలో పర్యటించి పలుసూచనలు చేశారు. మదీనా చికెన్ సెంటర్కు రూ.500, సెక్టర్-5 లో షాపునకు 5000 జరిమాన విధించారు. అదేవిధంగా వీధులలోని వెండింగ్షాపులను రెగ్యులేట్ చేయాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత, ఆరోగ్య విశాఖరీత్యా అందరు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని కోరారు. వీధులలో నిర్లక్ష్యం వహించిన శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ మేస్త్రీలకు జీతం కట్చేయాలని పేర్కొన్నారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ యస్.శ్రీనివాస్. ఇ.ఇ వెంకటి, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఏసిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రియాంక సంచలన వ్యాఖ్య

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని దెబ్బకొట్టి, ప్రతిపక్ష కూటమికి తోడ్పడటమే తమ వ్యూహమని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక బుధవారం చేసిన వ్యాఖ్య సంచలనం సృష్టించడమే కాకుండా, ఎన్నికల అనంతర పరిస్థితికి రాజకీయపక్షాలు సిద్ధపడటాన్ని సూచిస్తున్నది. వీలైన చోట తమ అభ్యర్థులు గెలిచేవిధంగా లేకపోతే బీజేపీ ఓట్లు చీల్చి కూటమి అభ్యర్థులు గెలిచేవిధంగా వ్యవహరిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. యూపీలో ఇప్పటివరకు నాలుగు విడుతల్లో 39 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇంకా మూడు విడుతల్లో పోలింగ్ జరుగవలసిన 41 స్థానాలు ప్రియాంక పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలోనే ఉన్నాయి. సోనియా, రాహుల్ పోటీచేసే స్థానాలు ఉండటంతో పాటు, కాంగ్రెస్ అంతో ఇంతో గట్టి పోటీ ఇచ్చేది ఈ ప్రాంతంలోనే. ఇంత కీలకమైన ప్రాంతానికి పోలింగ్ ప్రారంభమయ్యే ముందు కాంగ్రెస్ నాయకత్వం చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యకరమైనవే. స్వభావరీత్యా ప్రియాంక ప్రత్యర్థులపై విరుచుకపడే రకం. 5వ విడుతలో పోలింగ్ జరిగే 14 స్థానాలలో విజృంభించి ప్రచారం చేయవలసిన ప్రియాంక యూపీలో బీజేపీకి బలమైన ప్రత్యర్థి మహా సంఘటన మాత్రమేననీ, కాంగ్రెస్ పార్టీ కాదని పరోక్షంగా అంగీకరించారు. ఎన్నికలు ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎస్పీ-బీఎస్పీ కూటమి పట్ల కఠినంగానే వ్యవహరించింది. సోనియా, రాహుల్‌కు పోటీ పెట్టనందుకు ప్రతిగా తాము కూడా నాలుగైదు స్థానాల్లో మహా సంఘటన అభ్యర్థులకు పోటీ పెట్టలేదు. ఈ మాత్రం సర్దుబాటు మినహా వీలైనన్ని చోట్ల కాంగ్రెస్ బలమైన అభ్యర్థులను నిలిపింది. ఈ క్రమంలో కొన్నిచోట్ల బీజేపీ, మరికొన్ని చోట్ల మహా సంఘటన అభ్యర్థుల ఓట్లను చీల్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. కానీ ఎన్నికల సమరం మధ్యకొచ్చేసరికి మహా సంఘటన ప్రాధాన్యాన్ని గుర్తించింది.

ప్రియాంక సంచలన వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజు రాహుల్‌గాంధీ కూడా తమ పార్టీకి బలమైన అభ్యర్థులు లేనిచోట ఎస్పీ-బీఎస్పీ కూటమికి తోడ్పడుతున్నట్టు చెప్పుకున్నారు. యూపీలో లౌకిక కూటమి గెలుస్తుందనేది స్పష్టమని కూడా ఆయన అన్నారు. మాయావతి, అఖిలేశ్ అంటే తనకు ఎంతో గౌరవమని, యూపీలో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎన్నికలు ప్రారంభమైన నాటితో పోలి స్తే, ఆయన వైఖరిలో భారీ మార్పు కనిపిస్తున్నది. మోదీ మళ్ళా ప్రధాని కాబోరు, ఇది కచ్చితం అంటూనే నేను ప్రధానిని కావాలనుకుంటున్నానని లేదా కావాలనుకోవడం లేదని చెప్పలేనని అంటూ రాహుల్‌గాంధీ ఆచితూచి మాట్లాడారు. గతంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భం గా- లోక్‌సభ ఎన్నికల అనంతరం తగినంత బలం ఉంటే ప్రధాని అవుతానని చెప్పడానికి ఇప్పటికీ ఎంతో తేడా ఉన్నది. బీజేపీ కూటమి మెజారిటీ తెచ్చుకోలేదనే సంకేతాలు కనిపిస్తున్న దశలో చేసిన వ్యాఖ్యలివి. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీట్లు తెచ్చుకోగలుగుతుందనేదే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. తమకు మరీ తక్కువ స్థానాలు వస్తే, ఇతర లౌకిక పక్షాలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధపడాలె. మిగతా రాజకీయపక్షాలకు తాము మద్దతు ఇస్తాననే సందేశం ఇచ్చినప్పుడే, అవసరమైతే తమకు మద్దతు ఇవ్వమని అడిగే అవకాశం ఉంటుంది. యూపీలోని 80 స్థానాలలో 2014 ఎన్నికలలో బీజేపీ 71 స్థానాలు గెలుచుకున్నాయి. మరో రెండు స్థానాలలో బీజేపీ మద్దతుతో అప్నాదళ్ గెలిచింది. అంటే గత ఎన్నికల్లో బీజేపీకి లభించిన 281 స్థానాలలో 71 యూపీ నుంచే లభించాయి. ప్రియాంకను రంగంలోకి దింపి మహాసంఘటనను ఇరకాటంలో పెట్టాలనుకున్న రాహుల్ నాలుగు విడుతల పోలింగ్ ముగిసిన తర్వాత వ్యూహాన్ని సవరించుకున్నారు.

లోక్‌సభలో మొత్తం 543 స్థానాలుంటే, మొదటి నాలుగు విడుతల్లో 374 నియోజకవర్గాలకు పోలింగ్ ముగిసింది. ఈ నెల ఆరవ తేదీన ఐదవ దశలో ఏడు రాష్ట్రాలలోని 51 స్థానాలకు పోలింగ్ జరుగనున్నది. యూపీ, బీహార్‌లలో నాలుగు విడతలు, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఒక విడుత, దక్షిణాది రాష్ట్రాలతో పాటు గుజరాత్‌లోని అన్ని స్థానాలకు పోలింగ్ ముగిసినందున దేశవ్యాప్తంగా బీజేపీ పరిస్థితి ఎట్లా ఉన్నదనే అంచనా వివిధ రాజకీయపక్షాల నాయకులకు ఏర్పడి ఉంటుంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ వ్యాఖ్యలు కూడా గమనార్హమైనవి. యూపీలోని మహా సంఘటన దేశానికి కొత్త ప్రధానిని ఇస్తుందని అంటూనే, తన తండ్రి ములాయం ప్రధాని పదవి పోటీలో లేరని స్పష్టం చేశాడు. అయితే మాయావతి పేరును ప్రస్తావించలేదు. పలు రాష్ట్రాలలోని కూటములకు అవకాశాలు ఉన్నాయి, కానీ బీజేపీకే (మోదీ తప్ప) మరో నాయకుడు లేడు. సీట్ల సంఖ్య తేలిన తర్వాత ప్రధాని ఎవరనేది మా పార్టీ నిర్ణయిస్తుంది అన్నారు.

# మత్స్యకార పరిహారం పెంచాలి

తాళ్ళరేవు : వేట నిషేధం కాలానికి ఒక్కో మత్స్యకార కుటుంబానికి పరిహారం 12వేలుకు పెంచాలని రాష్ట్ర మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘ కార్యదర్శి కె.అప్పలరాజు డిమాండ్ చేశారు. రత్నవారిపేట, మట్ల పాలెం, కొత్తూరు, చినవలసల, పెదవలసల, గాడిమోగ భైరవపాలెం గ్రామాల్లో అప్పలరాజు, చెక్కా రమణి, కళావతి, బొడ్డు శ్రీనులతో కలిసి పర్యటించారు. ఏప్రిల్ 14 నుండి జూన్ 15 వరకు ప్రభుత్వం వేట నిషేధం విధించిందన్నారు.

మెకనైజ్ బోట్లలో వేటకు వెళ్ళేవారు 4వేలు పరిహారం వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి కుటుంబానికి 12 వేలు నగదుతో పాటు, బియ్యం, పప్పు, వంటనూనెతో సహా నిత్యావసర సరుకులు 2నెలలకు సరిపడా ఇవ్వాలన్నారు. మత్స్యకారులతో పాటు చేపలు విక్రయించేవారికి, బోట్లు వద్ద పనిచేసే వారికి, మహిళలకు ఇవ్వాలన్నారు.




విశాఖపట్నం, తేదీ, 4 మే, 2019: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ శనివారం దస్ పల్ల హోటల్ లో ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేరు వేరు ఆచారవ్య వహారాలు సంస్కృతులు నేపథ్యంతో ఉండే ప్రజలను చేరుకోవడం ప్రస్తుత రోజుల్లో ప్రజా సంబంధాల అధికారులకు పెనుసవాలుగా ఆమె అభివర్ణించారు.

అంతర్జాతీయ వాణిజ్యంలో సంస్థలు తమ వాణిజ్య ప్రగతికి ఆయా ప్రాంతాల్లోని ప్రజల సంస్కృతి సంప్రదాయాలు అర్థం చేసుకుని వాణిజ్య ప్రణాళికలను రూపొందించుకోవాల్సి న అవసరం ఉందన్నారు.

వివిధ దేశాల ప్రజల సాంస్కృతిక ఆచారవ్య వహారాలను అర్థం చేసుకుని ప్రజా సంబంధాలు నిర్వహిం చటం అంతర్జాతీయ వాణిజ్య సంస్థలకు కీలకమైనదని పేర్కొన్నారు. ఏ మాధ్యమం ద్వారా ప్రజా సంబంధాలు నెలకొల్పాలనే ది ఆయా దేశాల ను బట్టి ఆధారపడి ఉంటుందని ఉదాహరణకు ఆఫ్రికాలో 1.41 మంది మాత్రమే ఇంటర్నెట్కు అందుబాటులో ఉంటారని ఇలాంటి దేశాల్లో ప్రత్యామ్నాయ ప్రజా సంబంధాలు సంస్కృతి ఆధారంగా నెలకొల్పాలని సూచించారు.

సంస్థల బ్రాండ్ ఇమేజ్ ను పెంచే క్రమంలో రూపొందించే ప్రచార సామగ్రిని సహితం స్థానికంగా ఉండే ప్రజల సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని రూపొందించ గలిగితే నేరుగా ప్రజలకు చేరుతుందని ఆమె సూచించారు.

సంస్థల బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు ప్రజా సంబంధాల విభాగాలు ఉపయోగించే కరపత్రాలు ఇతర్రతా ప్రచార సామగ్రి స్థానిక భాషలో ప్రజలను నేరుగా సూటిగా చేరే విధంగా తయారుచేయగలిగితే విజయవంతం కాగలరని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి సంస్థల్లో పనిచేసే ప్రజా సంబంధాల అధికారులకు వివిధ ప్రాంతాల భాషలు సంస్కృతుల నేపథ్యం గురించి తెలుసుకోవడం ఎంత అవసరమో అంతర్జాతీయ సంస్థల తరపున పనిచేసే ప్రజా సంబంధాల శాఖలకు ఆయా దేశాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల వేషభాషలు గురించి తెలుసుకుని ముందుకు సాగడం కూడా అంతే అవసరమని ఆమె సూచించారు.

ప్రజా సంబంధాల కు సంస్కృతి కి మధ్య అవినాభావ సంబంధం ఉందని ఇది క్రమేపీ వృద్ధి చెందుతుందని ఈ దృశ్యా ప్రజా సంబంధాల అధికారులు సాంస్కృతిక మేళవింపుతో తమ కార్యకలాపాలను కొనసాగించాలని సూచించారు.

పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ విభాగం అధ్యక్షులు పి ఎల్ కె మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి విక్రమ్ కుమార్, ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ,పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత విభాగం అధ్యక్షులు శర్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాయంత్రాంగం నిర్ణయంమేరకు కేటాయించిన

### సమయాల్లో మాత్రమే దర్శనానికి అనుమతి

సింహాచలం : మే 7 వ తేదీన జరగనున్న చందనయాత్ర దర్శనానికి వచ్చు భక్తులు ముఖ్యంగా స్పెషల్ దర్శనం భక్తులు మరియు 1000 రూపాయల టికెట్లు వారు వారికి కేటాయించిన సమయాలలో మాత్రమే దర్శనమునకు రావలెనని ఎటువంటి టైం మినహాయింపులు ఉండబోవని ఇది జిల్లా దేవస్థానం పోలీసు శాఖ జిల్లా యంత్రాన్ గం నిర్ణయం మేరకు భక్తులు వారికి కేటాయించిన సమయంలో వచ్చి భక్తులుసహకరించవలిసిందిగా మరియు 1000 రూపాయల టిక్కెట్ల ద్వారా వచ్చేవారు కొత్త టోల్ గేట్ వద్ద దేవస్థానం వారు సిద్దంచేసిన మిని బస్ లో దర్శనానికి వెల్లి రావలయునని అందరూ క్యూ పద్ధతి పాటించి ఆర్ టి సీ దేవస్థానం ఏర్పాటుచేసిన వాహనాలలో దర్శనానికి ఉపయోగించుకోవాలని కొండపైన వాహనాలకు సరిపడా స్థలంలేనందున అందరూ అర్థంచేసుకుని సహకరించవల సిందిగా కోరారు.

ముఖ్యంగా దివ్యఅంగులూ కొరకు సాయంత్రం 4 నుంచి 5 సమయం కేటాయించామని కనుక భక్తులుఏవన్మందీ సహకరించవలిసిందిగా సింహాచల దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ ఏ సీ పి దేవప్రసాద్ గొపాలపట్నం సీ ఐ పెందుర్తి సి ఐ వెంకునాయుడు ఈ సమవేశంలో పాల్గొన్నారు .

## ఎంపీ అభ్యర్థికి గాయాలు.. తీవ్ర ఉద్రిక్తత

కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో బొన్‌గోన్ నియోజక వర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శాంతాను ఠాకూర్ ప్రయాణిస్తున్న కారును ఓ ఎస్‌యూవీ కారు ఢీకొట్టింది. జగులియా సమీపంలో జరిగిన ఈ ఘటనలో శాంతాను ఠాకూర్‌తో పాటూ మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పోలీస్ స్టిక్కర్ ఉన్న ఓ ఎస్‌యూవీ వాహనం శాంతాను ఠాకూర్ ప్రయాణిస్తున్న కారును అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. ఎస్‌యూవీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఈ ఘటనతో బొన్‌గోన్ నియోజకవర్గ పరిధిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

పెద్దమొత్తంలో శాంతాను ఠాకూర్ అనుచరులు గైగటా పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టారు.

## కవి సమయం

### గగన కుసుమం

సాక్షిగా వస్తాను
ఈ భువనం నుండి గగనానికి
సామాన్యుడి బతుకుని
కన్నీటి నదిలో
కష్టాల నావపై
పయనింప చేస్తున్న
రాజకీయ నాయకుల చరిత్రలను
వివరించడానికి
సాక్షిగా వస్తాను
విద్య వినయములకు
స్వస్తి చెప్పి
తప్పుదోవ పడుతూ
మత్తు గమ్మత్తులకు
చిత్తు చిత్తుగా
బానిసలవుతున్న
యువతీయువకుల
విలాసాలను
విశదీకరించడానికి
సాక్షిగా వస్తాను..

...కవితా రచన
ఆకాశం సత్యప్రకాష్

## పంచాంగం

మాసం : వైశాఖ తిథి : శు॥ పాడ్యమి, తె.4.31; భరణి సా.4.31; తె.వ.4.44ల

ఆదివారం 05-05-2019

**మేషం** : మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. శ్రీమతి శ్రీవారు ఆరోగ్య విషయంలో ఆందోళన పడతారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు.

**వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివాహితులకు అనుకూలం. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టిసారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.

**కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మిత్రులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసుకుంటుంది. వాహన యోగం పొందుతారు.

**సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

**కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

**తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెలకువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

**వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చుకుంటారు.

**ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందుతారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి.

**మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవతారు.

**కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్ని హితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహిం చండి. విదేశీ యత్నాలు ఫలించగలవు.

**మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందు తారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. బంధు మిత్రుల కలయికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం,

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

## ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శు భప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## భీమిలిలో గ్రూప్ 2 పరీక్షలకు ఏర్పాట్లు

భీమునిపట్నం : భీమిలిలో నేడు జరగబోవు గ్రూప్ 2 పరీక్షలకు ఏర్పాటులు చేశారు. స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో 240 మందికి, పండిట్ నెహ్రూ స్కూల్ లో 240 మందికి, సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో 250 మందికి, అలాగే గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ హై స్కూల్లో 240 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లైజనింగ్ అధికారి సీతారాం తెలియజేశారు. పరీక్షలకు సంభందించి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## భీమిలిలో ఎస్సైలకు బదిలీ

భీమునిపట్నం : భీమిలి లో శాంతిభద్రతల ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాసరావుకు 4వ పట్టణ స్టేషన్ కు పి. శ్రీను కి పెందుర్తి అదేవిధంగా ఆర్.మల్లేశ్వరరావుకు హార్బర్ ట్రాఫిక్ కి బదిలిపై వెళ్ళారు. వీరి స్థానములో స్పెషల్ బ్రాంచ్ నుండి ఎస్.సంతోష్ కుమార్, జి.ప్రసాద్, ఆర్.రాంబాబు ఇక్కడికిబదిలి పై వస్తున్నారు. అలాగే ఆనందపురం నుండి డి.వి.ఎల్ ప్రభాకర్ రోడ్డు సేఫ్టీ మొబైల్ విఆర్ లో ఉన్న ఎస్. రామారావు ట్రాఫిక్ ఎస్సైగా నియమితులయ్యారు.

## కారు ఢీకొనడంతో వృద్ధ దంపతులకు గాయాలు

భీమునిపట్నం : దొరతోట విశాఖపట్నం వెళుతున్న కారు నడిచి వెళ్తున్న వృద్ధ దంపతులను ఢీకొనడంతో వారికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పనిచేస్తున్న వెంకటరావు కారు ఈనెల 1న రాత్రి సమయంలో వృద్ధ దంపతులను ఢీకొని ఆగకుండా వెలిపోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే కారు నంబర్ ప్లేట్ క్రింద పడిపోవడంతో ఆనంబర్ ప్లేట్ ఆధారంగా ఆకారు రైటర్ వెంకటరావు దేనని తెలుసుకున్నారు. కాగా రైటర్ వెంకటరావు మాత్రం కారు తనదేనని ఆరోజు తాను స్టేషన్లో నే ఉన్నానని తన కారును డ్రైవర్ తీసుకుని వెళ్ళి నట్లు చెప్పా రని పోలీసులు తెలిపారు. భీమిలి సి.ఐ. వెంకటనారాయణ మాట్లాడుతూ పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## అక్రమంగా గ్రేవల్ తవ్వకాల పై ఆర్ఐ రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు

భీమునిపట్నం : భీమిలి మండలం కుమ్మరిపాలెం కేజిబి స్కూల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం.87లో సుమారు పది రోజులనుంచి రెండు లారీలు ఒక ప్రొక్లినేర్ తో అక్రమంగా రాత్రి సమయంలో కొండ గ్రేవేల్ ను తవ్వుతున్నారని. శనివారం ఆర్.ఐ రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తవ్వకాలపై ఎంక్వయిరీ చేసి వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సంగీతంతో మానసిక ప్రశాంతత

### - ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్



విశాఖపట్నం : డాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో శ్రీ సాయి సుస్వరవాణి సినీ సంగీత సంస్థ వ్యవస్థాపకురాలు ఎం.రత్న కుమారి సారథ్యంలో "ముత్యమంతా పసుపు ముఖమంతా ఛాయ" పేరున మూడు గంటల పాటు సినీ సంగీత విభావరి జరిగింది. నగరానికి చెందిన పలువురు గాయనీగాయకులు ఎం.రత్నకుమారితో సహకార గానం చేసి వివిధ సినీ చిత్రగీతాల్లోని మధుర గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.రాజశేఖర్ హాజ రైనారు. అనంతరం వారు కళాభిమానులనుద్దేశించి ప్రసంగిస్తూ సంగీతంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని ఆనందంగా గడపాలని కోరారు. సీనియర్ గాయనిగా ఎం.రత్న కుమారి విశాఖలో ప్రఖ్యాతిని పొందారని తెలిపారు. గాయనీమణిగానే కాకుండా సంగీత సంస్థను ఏర్పాటు చేసి సంస్థ ద్వారా చక్కని సంగీత కార్యక్రమాలను చేపడు తున్నందుకు ప్రశంసించారు. వీరితో పాటు సన్‌మూర్తి, బాదంగీర్ సాయి, చెన్నా తిరుమలరావు, తిలక్ పట్నాయక్ తదితరులు ప్రశంగించారు. ఎం.రత్నకుమారితో జి.శ్రీదేవి, బి.సత్యవతి, వి.ప్రభాకర్, ఎం.మాధవ రావు, ఎం.ఎస్.మాధవ్, ఎం.పుండరీ కుమార్, కోటేశ్వరరావు, కోటి, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, రమేష్, మెలోడి సత్యనారాయణ గాత్ర సహకారం చేసి వివిధ తెలుగు చలనచిత్రాల నుండి పలు మధుర గీతాలను ఆలపించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. సినీ సంగీత విభావరికి కీబోర్డుపై సోమేష్, తబలాపై శివ, రాజు, జాజ్‌పై, ఎస్.పైడిరాజు, కాంగోపై సిహెచ్.వి.సత్యనారాయణ, బ్యాంగోపై రాము వాద్య సహకారం అందజేశారు.

## సమాజ సేవలో నాన్ రెసిడెంట్ ఇండియన్స్ పేరెంట్స్ అసోసియేషన్



డాబాగార్డెన్స్ : నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్ విదేశాలలో ఉన్న ఇండియన్ పిల్లల తల్లిదండ్రుల సంఘం అని, ఈ సంఘాన్ని 1999 సంవత్సరంలో ఉగాదినాడు రాధాదేవి స్థాపించారని సంస్థ జనరల్ సెక్రెటరీ యల్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కమిటీ సభ్యుడైన ఆర్ఎస్ఎన్. నాయుడు, హైమావతిల 56 వ వివాహ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా నగరంలో ఓ హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ పది మందితో స్థాపించబడిన ఈ సంస్థ నేడు 182 మంది సభ్యులతో విరాజిల్లుతోంది అన్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీతారామరాజు మాట్లాడుతూ ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం సభ్యుల మధ్య మంచి స్నేహం, పరస్పర సహకారం విదేశాలలో వారి పిల్లల మధ్య కూడా స్నేహ సహకారాలను పెంపొందించడమే అన్నారు. గడిచిన సంవత్స రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. ఉత్తరాఖండ్, విశాఖపట్నం లో జరిగిన తుఫానుల కు తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందించామని తెలిపారు. డెఫ్ అండ్ డం విద్యార్థులకు నిత్యావసర సరుకులను బ్లడ్ డొనేషన్ క్యాంపు తదితర కార్యక్రమాలను కూడా నిర్వహించి సమాజసేవలో పాలుపంచుకున్న అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొని వివిధ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కమిషనర్ వర్మ



విజయనగరం : తమ ఇళ్లేకాదు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలనే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యంగా భావించాలన్నారు. రోజువారి పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా శనివారం కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పలు వార్డుల్లో పర్యటించారు. లంకవీధి, బాలాజీనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. అలాగే కృష్ణరాజపురంలో ప్రజలతో పారిశుద్ధ్య సేవలపై ఆరా తీశారు. పురపాలక వాహనాలు చెత్త తీసుకువెళ్లడానికి ప్రతీరోజు వస్తున్నాయో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పల్లివీధిలో కాలువ పూడిక తీత పనులను పర్యవేక్షించారు. అనంతరం బాబామెట్ట ప్రాం తంలో రోడ్డు మధ్యలో వేస్తున్న డివైడర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవు తుందన్నారు. పలు వ్యాధులకు మూలకారణం అపరిశుభ్ర వాతావరణమని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో దీనిని నియంత్రించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. కాలనీ అసోసియేషన్లు స్వచ్ఛభారత్ స్ఫూర్తితో వారి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచిం చారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. చెత్తా, చెదారాలను కాలువల్లో, రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# స్పీడు బ్రేకర్ల బందీఖానలో ప్రజల పాట్లు

### ప్రేక్షక పాత్రలో పురపాలకులు



పెద్దాపురం : వాహనాల అతివేగం అదుపు చేయడానికి రవాణాశాఖ వారు స్పీడు బ్రేకర్లను వేసి ప్రజలను ప్రమాదాల నుండి తప్పించి, రక్షించడానికి చర్యలు తీసుకుంటారు. ఆ ప్రాంతంలో వాహనదారులకు హెచ్చరికలు కూడా ప్రకటిస్తారు. కాని పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ప్రతి రోడ్డుకి 10 గ॥ల దూరానికి ఒక స్పీడు బ్రేకు ఉండడంతో పట్టణ ప్రజలు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తొక్కుతున్న సైకిల్ కంటే నెమ్మదిగా పట్టణంలో గల రోడ్లపై వాహనాలను నడుపుతున్నారు. దీనికి తోడు ప్రధానమైన మెయిన్‌రోడ్డులలో ఎక్కడ బడితే అక్కడ వాహనాలు నిలపడం, అడిగితే వారిపై తిరగబడి జవాబు చెప్పడం అలవాటుగా మారిపోయింది.

అత్యవసర పనిమీద పక్కదారిలో గల సందుల నుండి ప్రయాణిస్తే - ఆ సందులలో ప్రతి ఇంటి ముందు వాడకం నీరు కాలువలో పోవడానికి పైపు వేసి, దానిపై 1/2 అడుగుల ఎత్తున స్పీడు బ్రేకర్లు నిర్మించడంతో, వాహనాలపై వెళ్ళేవారు ఎగిరి పడడంతో పాటు, వాహనాలు రిపేర్లకు రావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

అధిక పన్నులు వేసి, వసూలు చేస్తున్న పురపాలకులు, ప్రజలకు పట్టణంలో కనీస రవాణా సౌకర్యం కూడా కలిగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నాతవరం : ప్రజలంతా దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నాతవరం గ్రామంలో ఆటోపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవి కాలం కావడం వల్ల ఆరుబయట నిద్రించే సమయంలో దొంగతనాలు అధికంగా జరుగుతాయన్నారు. కావున దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో ఎవరైనా ఎక్కువ రోజులు వేరే గ్రామాలకు వెళితే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల సందర్భంగా బెట్టింగులకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కిరణ్‌బేడి గవర్నర్ పదవికి రాజీనామా చేయాలి

యానాం : ప్రభుత్వ రోజువారి వ్యవహారాల్లో జోక్యం చేసుకున్న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పులో అఫడవిట్ రాజీనామా చేయాలని రాజ్యసభ సభ్యుడు సీపీఎం నేత టి.కె.రంగరాజన్ డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ఎంపికైన ప్రభుత్వానికే సర్వ అధికారాలు వుంటాయంటూ...

మద్రాసు హైకోర్టు తీర్పు ఇవ్వడం కేంద్రానికి, లెఫ్టినెంట్ గవర్నర్ చెంపదెబ్బని విమర్శించారు. గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మినారాయణ న్యాయస్థానంలో కేసు దాఖలు చేయగా కోర్టు స్పష్టంగా ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కిరణ్‌బేడి తన పదవికి రాజీనామా చేయాలని లేకుంటే కేంద్రమే కిరణ్‌బేడిని వెనక్కి పిలవాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి సర్వ హక్కులు వుంటాయన్న విషయాన్ని కిరణ్‌బేడి తెలుసుకోవాలని, తీర్పుకు కట్టుబడి గవర్నర్ పదవికి రాజీనామా చేసి ప్రజలకు, ప్రభుత్వానికి క్షమాపణ చెప్పమని డిమాండ్ చేశారు.

# మే 31 నాటికి ఖాళీ స్థలాలు, నీటి నిల్వ స్థలాలు గుర్తించండి

### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : మే 31 నాటికి ఖాళీ స్థలాలు మరియు నీటి నిల్వ స్థలాలను గుర్తించి వాటిని వెంటనే పూడ్చివేసేలా చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరి నారాయణన్ పేర్కో న్నారు. కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించిన మలేరియా, డెంగూ వ్యాధుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల ఉత్పత్తి వ్యాప్తిని అరికట్టాలంటే నగరమంతా పరిశుభ్రత ప్రతిబింబించేలా చూడాలని అధికారులు సిబ్బందికి హితవు పలికారు. ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. డ్రెయిన్ క్లియరింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని , ఇంటింటికి ప్రతి వర్కర్ చైతన్యవంతం చేసి స్టెన్సిలింగ్ స్పష్టంగా ఉండేలా చూడాలని కోరారు. హైరిస్క్ ఏరియాలలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వార్డుల స్పెషల్ ఆఫీసర్లు సర్వయిలెన్స్ చేపట్టి దోమల ఉత్పత్తి, వ్యాప్తి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ పట్ల శ్రద్ధవహించాలని కోరారు. ఆర్.డబ్ల్యు.ఏలు, ఎస్.ఎల్.ఎఫ్, హోటల్ అసోసియేషన్స్‌ను ఐ.ఇ.సి కార్యక్రమాలద్వారా చైతన్యవంతం చేయాలని సూచించారు. వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు ప్రతి రోజు రెండు గంటలు వార్డులలో తిరిగి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, అదేరోజు సాయంకాలం నివేదికలను అందజేయాలని కోరారు. నగరంలో దోమలను తరిమేసేలా స్పెషల్ డ్రైవ్‌ను రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమం వచ్చేవారంలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

తొలుత డివిజన్, జోన్, వార్డు లవారీగా సమీ క్షించారు. అందరు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని కోరారు.

సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, పిడి యుసిడి డి.శ్రీనివాసన్, డిసిఆర్ సోమన్నారాయణ, ఎస్.ఇలు వినయకుమార్, ప్రసాదరాజు, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, వార్డు లెవెల్ స్పెషల్ ఆపీసర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రణాళికలు



అచ్యుతాపురం : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టఫర్ తిలక్ అన్నారు .శనివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గంలో ని పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఏఐసీసీ అద్యక్షుడు రాహుల్ గాంధీ అదేశాలు మేరకు అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు .గ్రామ పంచాయతీల్లో కమిటీలు వేసి ప్రత్యేకహోద అంశాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు .యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూండ్రపు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి రుత్తల శ్రీరామ్ మూర్తి ,విజయనగరం డిసిసి అద్యక్షుడు యడ్ల ఆదిరాజ్ , అచ్యుతాపురం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తనకాల అనంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ సుబద్రరావు ,కె శివాజీ ,రవి ,రామసత్యం ,వీరునాయుడు ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలపై తక్షణం స్పందించాలి

రోలుగుంట : తాగునీటి సమస్యలపై సత్వరమే స్పందించాలని ఎంపిడిఒ గౌరీ శంకరరావు సిబ్బందిని ఆదేశించారు. నీటి పథకాలు అమలు, సిబ్బంది పనితీరు, నీటి సమస్యలపై ఆయా గ్రామాల నుంచి వస్తున్న ఫిర్యాదులపై చర్చించారు.

## ఉద్యానవనశాఖ అధికారిగా శైలజ

పెద్దాపురం : పెద్దాపురం డివిజన్ ఉద్యానవనశాఖ అధికారిగా ఎం.శైలజ నియమించబడినారు. ఇంతవరకు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించిన పూజిత పిఠాపురంనకు బదిలీ కావడంతో, ఆమె స్థానంలో శైలజను నియమిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## నూకాలమ్మ ఆలయ ఆదాయం రూ.16.71 వేలు

పెద్దాపురం : పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో గల నూకాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా 22 రోజులకు వచ్చిన టికెట్ల రూపంలో రూ.16,71,256-00/-లు వచ్చినదని ఇఓ బ్రీపులి నారాయణమూర్తి తెలిపారు. మొదటి ఆదివారం రూ.1.16,000/-; 2వ ఆదివారం రూ.14 లక్షలు; 3వ ఆదివారం రూ.2 లక్షల 25 వేలు; 4వ ఆదివారం 2 లక్షల 15వేల ఆదాయం వచ్చినదని తెలిపారు. ప్రత్యేకంగా హుండీ ద్వారా రూ.12 లక్షల 17వేలు ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు.

# ఘనంగా ముగిసిన కనకదుర్గ జాతర మహోత్సవాలు



అన్నవరం......తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం రత్నగిరి శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో కొండ దిగువన తొలిపావాంచ వద్ద కొలువై క్షేత్ర రక్షకురాలుగా భక్తులచే పూజలందుకుంటున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో అమ్మవారి చైత్రమాస జాతర మహోత్సవాలు అమావాస్య శనివారంతో ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ సుగంధభరిత పుష్పాలతో సుందరంగా అలంకరించిన అమ్మవారి ఆలయంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,చండీ మండపారాధన మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత శ్రీ సూక్తం, దుర్గాసూక్తం,లలితా సహస్రనామాలతో లక్ష కుంకుమార్చన చేసి లలితా సహస్ర నామ హోమాన్ని నిర్వహించారు.జాతర మహోత్సవాలు చివరి రోజైన శనివారం నాడు చండీ హోమం చేసిన అనంతరం మహా పూర్ణాహుతితో జాతర మహోత్సవ కార్యక్రమాలు చేసి దీక్షావిరమణతో జాతర మహోత్సవాలు ముగించారు. అమ్మవారి ఆలయంలో ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతీరోజు లక్షకుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.

పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి. సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు కంచిభట్ల రాంకుమార్ శర్మ ,చల్లపల్లి.ప్రసాద్ శర్మ, పురోహితులు ముత్య. సత్యనారాయణ, పాలంకి.చిన పట్టాభిరామమూర్తి,వేద పండితులు కపిలవాయి.

రామశాస్త్రి తదితర సుమారు 25 మంది వైదిక బృందం ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ సహాయ కమీషనరు ఈరంకి. జగన్నాధరావు,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,ఆలయ అధికారులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావ యాత్రకు ఏడాది పూర్తి

## కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం : వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి విశాఖపట్నంలో చేసిన సంఘీభావ యాత్రకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో పాపా హోంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరై పిల్లలకు పుస్తకాలు పళ్ళు బిస్కెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ విశాఖపట్నంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా సంఘీభావ యాత్ర పేరిట లో ఆరు పదులు వయసులో కూడా విశాఖపట్నం మొత్తం 250 కిలోమీటర్ల సుదీర్ఘమయిన సాహసోపేతమైన పాదయాత్ర చేపట్టి విశాఖపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కారకులయ్యారు దానియొక్క ప్రతిఫలంగా జగనన్న నాయకత్వంలో దాదాపు విశాఖపట్నంలో అన్ని నియోజకవర్గాల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని కొండా రాజీవ్ గాంధీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విల్లూరి భాస్కరరావు ముజీఫ్ ఖాన్ వరలక్ష్మి వాసు నర్సింగరావు మూర్తి వేణు ప్రసాద్ త్రినాధ్ ఖదీర్ ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా లాయర్స్ తరుపున ఎన్నికైన అన్నవరం న్యాయవాదులు





అన్నవరం..... తూ.గో.జిల్లా అల్ ఇండియా లాయర్స్ యూనియన్ తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం కాకినాడ బార్ అసోసియేషన్ లైబ్రరీ హలులో జరిగిన జిల్లా మహసభలో జిల్లా ప్రెసిడెంట్ మేకపాటి.ధర్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరములలో జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని,జూనియర్ న్యాయవాదులు కోసం అనేక శిక్షణ తరగతులు నిర్వహించామని,జేసీజే పరీక్ష కోసం మోడల్ టెస్ట్ లను ప్రతీ సంవత్సరం క్రమము తప్పకుండా నిర్వహిస్తూ,న్యాయవాదుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని చెప్పారు.అలాగే రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై అందరూ కలసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కమిటీలో జిల్లా ప్రెసిడెంట్ గా మేకపాటి.ధర్మారెడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీగా గోపన.సునీల్ కాంత్,జిల్లా ఉపాధ్యక్షులుగా పట్నాయక్, బండి.రామకృష్ణ, ఆర్.వి.రమణ,బళ్ళ.రవికుమార్,సెక్రటరీలుగా జి.హరికృష్ణ, జి.వి.దేశి,జియస్.భాస్కర ఆచార్యులు,పి.వసంత కుమార్ మరియు ట్రెజరర్ గా ఆకాశపు.మల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జొన్నాడ.రాజేషి తో పాటు 15 మంది సభ్యులు ఎన్నికైనారు.అన్నవరం గ్రామానికి చెందిన ఆకాశపు.మల్లేశ్వరరావు ట్రెజరర్ గా,జొన్నాడ.రాజేష్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అన్నవరం గ్రామ పుర ప్రజలు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు.

అదేవిధంగా స్థానిక గ్రామీణ వైద్యుడు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు మరియు పారా లీగల్ వాలంటరీ ఇండుగబల్లి.నూకరాజు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి నెల పండగ



భీమునిపట్నం : భీమునిపట్నం శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గ్రామ దేవత జాతర మహోత్సవములో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం . నెల పండుగ ఘనంగా నిర్వించారు ఉదయం నుంచి పులివే షాలు గ్రామ పుర వీధుల్లో తిరిగి అలరించాయి సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వ హించా రు. అలాగే పండుగ చక్కగా నిర్వ హించడానికి సహకరించిన దాతలకు మరియు అధికారులకు వాలంటీర్లకు గంటస్తంభం స్టేజి వద్ద జ్ఞాపికలు అందజేసారు సాంస్కృతిక కార్యక్రమాలను పుర్రప్రజలు, దాతలు, ఆలయ పూజారులు మరియు ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో పండగ ఘనంగా

జరి గింది . కమి టి అధ్యక్షులు కదిరి జగన్నాధం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్యరాజు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కార్యదర్శి పి. యోగి, కోశాధికారి పి. ఎర్ర య్య రెడ్డి , ఆర్ నరసింగరావు, పి. మధు , భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా. నూకరాజు భీమిలీ సి ఐ వెంకట నారాయణ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అధ్యాపకులు సామాజిక సమస్యలపై ఉద్యమించాలి



ములగాడ: వరకట్నం మద్యపానం లైంగిక వివక్షత అంటరానితనం కులతత్వం బాల్య వివాహాలు బాల కార్మికుల వ్యవస్థ బాలల అక్రమ రవాణా గృహహింస హత్యలు నిరక్షరాస్యత మొదలైనవి సామాజిక సమస్యలపై అధ్యాపకులు ఉద్యమించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ పి ఎస్ భాగ్య లక్ష్మి అన్నారు ఈ నెల 1 తేదీ నుండి మూడో తేదీ వరకు విజయ నగరంలో నిర్వహించిన విజయనగరం జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి రిసోర్స్ పర్సన్ గా మాట్లాడుతూ అధ్యాపకుల సామాజిక మార్పులకు సాధన కావాలని అన్నారు గురజాడ అప్పారావు కందుకూరి వీరేశలింగం మొదలైన సంఘసంస్కర్తలు అందరు అధ్యాపకులే నని వారికి గుర్తు చేశారు అధ్యాపకులు చదువుతో విద్యార్థులకు సంస్కారాన్ని సేవా భావాన్ని కూడా నేర్పాలని కోరారు స్త్రీల సమస్యల పై లైంగిక తత్వంపై ఆమె ప్రత్యేక ప్రసంగం చేశారు అదేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవ పథకం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్ హరినాథ్ పాల్గొని మాట్లాడుతూ బాల సమస్యల గురించి శిశు మరణాల నిరోధం గురించి చిన్నారులు వేయించవలసిన టీకాలు గురించి వ్యక్తిగత పరిశుభ్రత పారిశుధ్యం గురించి ప్రత్యేకంగా ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ కిషోర్ ఉజ్వల స్వరూప్ రమేష్ బాబు సూర్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

# మజ్జిగ మరియు ప్రసాదం వితరణ



విశాఖ ఉత్తర నియోజకవర్గం 36వ వార్డు దేవేంద్రనగర్లో నూకలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మజ్జిగ మరియు ప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు.



36 వార్డు అధ్యక్షుడు కె.పి.రత్నాకర్, కె.రమణమ్మ, పి.పద్మ, శంకర్, వి.శ్రీనివాస్, రాజేష్, నవీన్, సాయి, జె.దాసు, ఆలయం కమిటి పెద్దలు తదితరులు పాల్గొన్నారు అన్నప్రసాద వితరణలో భక్తులు విరివిగా పాల్గొని అమ్మ కృపకు పాత్రులయ్యారు.

# ఐఎన్‌సిఇ కో-ఆపరేటీవ్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




విశాఖపట్నం: ఐఎన్‌సిఇ కో-ఆపరేటీవ్ సొసైటీ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల్లో భాగంగా రెడ్‌క్రాస్ సంస్థలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నేవల్ డాక్‌యార్డు జనరల్ మేనేజర్ కమోడోర్ కె.డి.జోషి పాల్గొని రక్తదానం చాల అవసరమైందని, దీనికి అందరు సహకరించాలని కోరుతూ దాతలను అభినందించారు. జిల్లా కో-ఆపరేటీవ్ అధికారి ఎన్.డి.మిల్టన్ మాట్లాడూ ఐఎన్‌సిఇ కో-ఆపరేటీవ్ సొసైటీ సభ్యుల యొక్క ఆర్థిక అవసరాలు తీర్చడమేగాకుండా సమాజ శ్రేయస్సుకోసం ఉపయోగపడే రక్తదాన శిబిరం లాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని ప్రసంశించారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ సిఐటియు నిరంతరం కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. మేడే సందర్భంగా అమరవీరుల ప్రాణాత్యాగాలను స్మరించుకుంటూ ఈ రోజు రక్తదాన శిబిరాన్ని ఐఎన్‌సిఇ కో-ఆపరేటీవ్ సొసైటీ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనేక మంది కార్మికులు, ప్రజలు ప్రమాదాలు జరిగి రక్తం సకాలంలో అందకపోవడం వలన అనేక వేల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందుకే సిఐటియు కార్మికులు, ప్రజల ప్రాణాలను కాపాడేదుంకు "రక్తదానం చేయండి - మరొకరి ప్రాణం కాపాడండి" అనే నినాదంతో రక్తదాన కార్యక్రమం చేపట్టిందన్నారు. గతంలో స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వాలని కోరుతూ 700మంది రక్తదానం చేసారన్నారు. వేసవికాలంలో రక్తం కొరత చాలా తీవ్రంగా వుంటుందని, బ్లడ్ బ్యాంక్స్‌లో కూడా రక్త నిలవలు వుండవన్నారు. అందుకే సిఐటియు మేడే సందర్భంగా మే1వ తేది నుండి జూన్ 14 ప్రపంచ బ్లడ్ డోనర్స్ డే వరకు ఈ రక్తదాన శిబిరాల్ని కొనసాగిస్తామని, సుమారు 1000 యూనిట్లు బ్లడ్‌ను సేకరిస్తామని తెలిపారు.

సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ సిఐటియు కార్మికులు, ప్రజల యొక్క సమస్యల మీద నిరంతరం పోరాడుతునే సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందన్నారు. ఈరోజు రక్తదాన శిబిరాన్ని పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.

8గంటల పనిదినం కోసం సుమారు 135సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడం చేసారని, ఆ పోరాటంలో అనేక వేలమంది ప్రాణాత్యాగం చేసారన్నారు. దాని ఫలితమే ఈరోజు కార్మికులు అనుభవిస్తు 8గంటల పనిదినం అన్నారు. దాని స్ఫూర్తితో అనేక పోరాటాలుచేసి అనేక హక్కులు సాధించుకుంటున్నారన్నారు. హక్కులు సాధనకోసం మాత్రమే కాకుండా సమాజం ఎడల సేవా నిరతి కలిగివుండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్జికల్ కెప్టెన్ పి.కె.మిశ్ర, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్, జెసిఎం లీడర్ శ్రీ పి.గోపాలకృష్ణ, ఎన్‌సిఇయు అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.రమణ, పి.నాగేశ్వరరావు, ఎన్‌ఎడిసి యూనియన్ కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు రక్తదానం చేసిన కార్మికులు, ఉద్యోగులను అభినందించారు. ఐఎన్‌సిఇ కో-ఆపరేటీవ్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఎం.చిన్నారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ ఎం.రత్నాకర్, వై.శివాజీ, వై.రాజేష్‌లతో పాటు ఎన్‌సిఇయు నాయకులు పి.వి.రమణ, వై.శేఖర్ తదితరులు నాయకత్వం వహించారు.

# చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : వివి లక్ష్మీనారాయణ



గాజువాక : వేసవితాపానికి గురవకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జనసేన పార్టీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి వివి.లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం 50వ వార్డు వికాస్‌నగర్‌లో రెయ్యి.రత్నం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎండతీవ్రత దృష్ట్యా జనసందోహం ఎక్కువగా ఉండే ప్రధానకూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటుకు జనసేన శ్రేణులంతా కృషి చేయాలని తద్వారా భానుడి ప్రతాపానికి లోనుకాకుండా అనేకమందికి మంచినీటిని అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి గడసాల. అప్పారావు, తిప్పల రమణారెడ్డి, పశ్చిమ నియోజకవర్గం నాయకులు డాక్టర్ పివి సురేష్, 50వ వార్డు నాయకులు నాగిశెట్టి శ్రీను, నానాజీ, సాడే రామా రావు, జాగారపు అర్జున్, ధనలక్ష్మీ, ఢిల్లీ, వనజాక్షి, భార్గవ్, ఉంగరాల శ్రీను, జాగారపు శ్రీను, సుజాత, పోతిన. శ్రీనివాసరావు, ముసలయ్య ,నూకరాజు, సురేష్, సాయి, మజ్జి. వాసు, పురుషోత్తం,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హాజీపూర్ ఘటనలో ఆ సైకోతో పాటు మరికొందరు!

### గుర్తించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్



హైదరాబాద్: యాదాద్రి భువనగిరి జిల్లాలోని హాజీపూర్‌లో బాలికలపై అతి కిరాతకంగా అఘాయిత్యం చేసి హతమార్చిన దారుణ ఘటనలో నిందితుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు మరికొందరు ఉన్నారని టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు నేరెళ్ల శారద ఆరోపించారు. శనివారం ఆమె డీజీపీ మహేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. హంతకుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఉన్నవారిని పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాలు, పోలీసులతో సీఎం చర్చించి పూర్వాపరాలు వెలికి తీయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. హాజీపూర్ వంటి ఘటనలు మరెక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# జేసీ దివాకర్ రెడ్డిపై సీపీఐ రామకృష్ణ ఫిర్యాదు

### *సీఈవో ద్వివేదికి సీపీఐ రామకృష్ణ లేఖ*



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేదికి సీపీఐ నేత రామకృష్ణ శనివారం లేఖ రాశారు. టీడీపీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు. అనంతపురం లోక్‌సభ స్థానానికి తన కుమారుడు పవన్ పోటీ చేస్తే.. రూ.50 కోట్లు ఖర్చయింది, ఒక్కో ఓటుకు రూ.2వేలు ఇచ్చామన్న జేసీ దివాకర్ రెడ్డి వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని, ఈసీ, అనంతపురం, గుంటూరు జిల్లా కలెక్టర్లు ఇప్పటివరకూ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ద్వివేది దృష్టికి తెచ్చారు. అనంతపురం లోక్‌సభ స్థానం ఎన్నికల ఫలితాలను ప్రకటించరాదని, జేసీ నుంచి సాక్షులకు భద్రత కల్పించాలని రామకృష్ణ తన లేఖలో కోరారు.

**చదవండి: ఓటుకు రూ. రెండు వేలు ఇచ్చాం : జేసీ**

కాగా ఎన్నికల్లో గెలవడానికి కోట్లాది రూపాయలు ఖర్చుచేశామని జేసీ బహిరంగంగానే వ్యాఖ్యానించడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీలు ఆయనపై ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈసీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అనంతపురం జిల్లా తాడిపత్రి రిటర్నింగ్ అధికారి.. జేసీ దివాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని నిర్ధారించిన విషయం విదితమే.

# మా అమ్మ ఆరోగ్యంగా ఉన్నారు

### *నటి మృతి చెందారంటూ వదంతులు.. కుమార్తె అసహనం*





ముంబయి: అలనాటి తార ముంతాజ్ మరణించారని వచ్చిన వార్తల్ని ఆమె కుమార్తె తన్య ఖండించారు. తన తల్లి ఆరోగ్యంగా ఉన్నారంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోను షేర్ చేశారు. ఇలాంటి వదంతుల్ని ప్రచారం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సినీ, ట్రేడ్ అనలిస్ట్ కోమల్ నాహ్తా ముంతాజ్ గుండెపోటుతో కన్నుమూశారని, శనివారం అంత్యక్రియలు నిర్వహిస్తారని పోస్ట్ చేశారు. దీంతో దిగ్భ్రాంతి చెందిన నెటిజన్లు ఆమె ఆత్మకు శాంతి చేకూరాల్ని కోరుతూ కామెంట్లు చేశారు.

ఈ నేపథ్యంలో తన్య మాట్లాడుతూ.. మా అమ్మ మృతిపై మరోసారి వదంతులు రావడం చూసి నాకు విసుగొచ్చింది. ఆమె ఎప్పటిలాగే ఆరోగ్యంగా, చూడటానికి ఎంతో అందంగా ఉన్నారు. తను ఆరోగ్యంగా ఉన్న విషయాన్ని అభిమానులకు చెప్పమని అమ్మ నాతో అన్నారు. అవన్నీ చెత్త వార్తలు అని పేర్కొన్నారు. అదేవిధంగా దర్శకుడు మిలాప్ జవేరీ కూడా ఈ వదంతులపై స్పందించారు. ముంతాజ్ ఆంటీ ఆరోగ్యంగా ఉన్నారు. ఆమె ఆరోగ్యం ఎంతో బాగుంది. ఇప్పుడే ఆమె మేనల్లుడితో మాట్లాడాను. ఇలాంటి వార్తల్ని ప్రచారం చేయొద్దని ఆమె కోరారు అని ఆయన ట్వీట్ చేశారు. దీంతో కోమల్ నాహ్తా క్షమాపణలు చెప్పారు. తనకు చిత్ర వర్గాల నుంచి తప్పుడు సమాచారం వచ్చిందని చెప్పారు. బాల్నిగా కెరీర్ ప్రారంభించిన ముంతాజ్ 70వ దశకంలో టాప్ డ్యాన్సర్‌లలో ఒకరిగా గుర్తింపు పొందారు.

## ట్రంప్‌ను చూశారుగా.. మరి మోదీని..



లఖ్‌నవూ : యూపీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రత్యర్థులను విమర్శించడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవట్లేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ 10,000 అబద్ధాలను పూర్తి చేసుకొన్నారన్న వార్తను దేశ రాజకీయాలకు లంకెపెట్టారు. బహుజన్ సమాజ్ వాదీపార్టీ అధినేత మాయావతి ఇటీవల ఒక ట్వీట్‌ను చేశారు. వాషింగ్టన్ పోస్టు ఒక నిజనిర్ధరణ వ్యవస్థ సాయంతో అమెరికా అధ్యక్షుడి అబద్ధాలను లెక్కపెట్టడం మొదలుపెట్టింది. ఆయన 800 రోజుల్లో 10వేల అబద్ధాలను చెప్పారు. అమెరికన్ మీడియా చాలా అప్రమత్తంగా ఉంది. కానీ, ప్రధాని నరేంద్ర మోదీపై మీ అభిప్రాయం ఏమిటీ? అని ఆమె ట్వీట్ చేశారు.

భాజపా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో మంచి రోజులు వస్తాయని గత ఎన్నికల్లో ప్రచారం చేసింది. ఈ ప్రచారంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. మాయావతి కూడా మోదీని తీవ్రంగా విమర్శించే నేతల్లో ఒకరు. ఆమె ఇప్పుడు సమాజ్ వాదీపార్టీతో జట్టుకట్టడంతో మోదీపై విమర్శలన పరంపరను తీవ్రం చేశారు.

## ఏజెంట్ల జాబితా అందజేయండి

చిత్తూరు : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా టేబుళ్ల వారీగా కౌంటింగ్ ఏజెంట్ల జాబితాను త్వరగా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రద్యుమ్న పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై శనివారం జిల్లా సచివాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 23న జరిగే ఓట్ల లెక్కింపు కోసం 10వ తేదీ లోపల కౌంటింగ్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు.

# ఆప్ లాంటి పార్టీ కేంద్రంలో ఉండాలి: ప్రకాష్ రాజ్



న్యూఢిల్లీ: ఈ దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే తాము చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారని, ఎంతో కమిట్‌మెంట్ ఉన్న అలాంటి పార్టీయే కేంద్రంలో అధికారంలోకి రావాలని నటుడు, బెంగుళూరు దక్షిణ లోక్‌సభ నియోజకర్గ స్వతంత్ర అభ్యర్థి ప్రకాష్ రాజ్ అన్నారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నప్పటికీ దేశం కోసం ఆలోచించే వారిని పట్టుకోవాలని అన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ చాలా అద్భుతంగా పని చేస్తోందని కితాబిచ్చారు. వాళ్ల ఆలోచనలు, నిర్ణయాలు తనకు బాగా నచ్చాయని అందుకే ఆప్‌కు మద్దతుగా ఢిల్లీలో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నికలు జరగాలి కానీ, ఎవరినో కించడపర్చడానికి కాదని, పార్లమెంట్‌లో ప్రజా గొంతుక వినిపించాలంటే కేజ్రీవాల్ లాంటి వారు పార్లమెంటుకు వెళ్లాలని ప్రకాష్ రాజ్ అన్నారు.

## నెట్స్‌లోనూ బుమ్రాతో ఇబ్బందులే : యువరాజ్

ముంబయి : నెట్స్‌లో కూడా బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవాలని అనుకోవట్లేదని ముంబయి ఇండియన్స్ ఆల్‌రౌండర్ యువరాజ్‌సింగ్ పేర్కొన్నాడు. ఒకవేళ బుమ్రాను ఎదుర్కోవాల్సి వస్తే ముందుగానే అతని దగ్గరికి వెళ్లి నువ్వు నాకు బౌలింగ్ చేయకు అని కోరతానని యూవీ అన్నాడు. నెట్స్‌లో అతడి బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు ముంబయి ఆటగాళ్లు ఇబ్బందులు పడతారని యూవీ పేర్కొన్నాడు. యువరాజ్, బుమ్రా ఇద్దరూ ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ప్రపంచకప్ దగ్గరపడుతున్న నేపథ్యంలో యూవీ భారత క్రికెట్ జట్టు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

ప్రపంచంలోనే అత్యుత్తమ ముగ్గురు బౌలర్లలో బుమ్రా కచ్చితంగా ఉంటాడు. ప్రస్తుతం ప్రపంచకప్ ఆడే బౌలర్లలో బుమ్రానే ఫేవరెట్ బౌలర్. బంతితో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థుడు బుమ్రా. అతను ఎంతో నిలకడగా రాణిస్తున్నాడని అన్నాడు. అతను బౌలింగ్ వేస్తుంటే ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ గుండెల్లో భయం మొదలవుతుంది. పేస్ బౌలింగ్ బాగానే ఉన్న టీమిండియాను స్పిన్ కలవరపెడుతోంది.

# తెలంగాణ ఎమ్మెల్యేలకు ఐటీ శాఖ ఝలక్

హైదరాబాద్: తెలంగాణ శాసన సభ్యులకు ఆదాయపన్ను శాఖ భారీ షాక్ ఇచ్చింది. ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరచిన స్థిర, చర ఆస్తులకు సంబంధించిన వివరాలు తెలపాలని ఆదేశించింది. ఈ మేరకు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. గత ఎన్నికల్లో ఉన్న ఆస్తులు తాజాగా అఫిడవిట్‌లో పొందుపరచిన ఆస్తులతో వ్యత్యాసాలపై ఎమ్మెల్యేల వివరణ కోరింది. ఐటీ శాఖ పంపిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు తమ ఆస్తుల వివరాలు పంపేందుకు సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యేల ఆస్తుల వివరాల్లో గతంతో పోలిస్తే భారీ వ్యత్యాసం కనబడటంతో ఆదాయపన్ను శాఖ నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది.

ప్రజా ప్రతినిధుల ఆస్తులు భారీగా పెరిగినట్టు గుర్తించిన ఐటీ శాఖ ఈ మేరకు చర్య తీసుకున్నట్టు సమాచారం. అయితే ఎమ్మెల్యేలు అందరికీ నోటీసులు పంపిందా, కొంతమందికే జారీ చేసిందా అనేది వెల్లడి కాలేదు. ఎవరెవరికి నోటీసులు ఇచ్చారనే దానిపై వెంటనే స్పష్టత రాలేదు.

# 90,000 వీడియోలు తొలగించాం

వాషింగ్టన్: ప్రపంచ దేశాల్ని ఉగ్రవాదం వణికిస్తున్న తరుణంలో సామాజిక మాధ్యమాలన్నీ ఉగ్రవాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, సందేశాలు ప్రచారంలోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇదే తరహాలో 2019 మొదటి త్రైమాసికంలో అనుమానాస్పదంగా ఉన్న 10 లక్షలకు పైగా వీడియోలను వడపోసి ఉగ్రవాదాన్ని ప్రేరేపించే విధంగా ఉన్న దాదాపు 90,000 వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగించినట్లు గూగుల్ తెలిపింది. ఆయా వీడియోలు సంస్థ నిబంధనలను ఉల్లంఘించాయని అందుకే వాటిని తొలగించామని యూఎస్ హౌజ్ కమిటీకి గూగుల్ నివేదించింది. ఇలా వీడియోలను వడపోసి, సందేహాత్మకంగా ఉన్న వాటిని తొలగించడానికి ఏటా వందల మిలియన్ల డాలర్లను ఖర్చు చేస్తున్నట్లు గూగుల్ తెలిపింది.

అయితే ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొన్ని టెక్ సంస్థలు ముందుకు రావడం లేదని యూఎస్ హౌజ్ కమిటీ అభిప్రాయపడింది. ఫేస్‌బుక్ అసలు స్పందించడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. న్యూజిలాండ్‌లో మసీదుల్లో దాడులు జరిగిన సమయంలో ఆ దాడికి పాల్పడిన వారంతా ఫేస్‌బుక్ ద్వారా సంప్రదింపులు జరిపారని తెలిపింది. వారు దాడులు జరుపుతున్నప్పుడు కూడా ఫేస్‌బుక్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసినా నివారించడంలో, భద్రతా బలగాలను అప్రమత్తం చేయడంలో ఫేస్‌బుక్ పూర్తిగా విఫలమైందని వెల్లడించింది. ఇదే తరుణంలో 2015 ఆగస్టు నుంచి 2018 జూన్ మధ్య కాలంలో అనుమానాస్పదంగా ఉన్న, నిబంధనలకు విరుద్ధంగా పోస్టులు పెడుతున్న 14 లక్షలకు పైగా ఖాతాలను మూసివేసినట్లు ట్విటర్ డైరెక్టర్ కార్లోస్ మోన్జే జూనియర్ తెలిపారు. ఉగ్రవాద నియంత్రణలో భాగంగా తమ వంతు కృషి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుకుంటున్నారు



దిల్లీ: ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రాహుల్ గాంధీ తన సొంత పార్టీ కాంగ్రెస్ ప్రతిష్ఠను దిగజార్చుకుంటున్నారని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారు. ఇటీవల రాహుల్ ఓ సమావేశంలో మాట్లాడుతూ..మోదీ విధానాలను ఎండగట్టి ఆయన ప్రతిష్ఠను విచ్ఛిన్నం చేశాను అని అన్నారు. దీనిపై స్పందించిన జైట్లీ.. రాహుల్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు మోదీ అని.. అలాంటి వ్యక్తి ప్రతిష్ఠకు ఎలా భంగం కలిగించగలరని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కుటుంబానికి చెందిన వ్యక్తి మరో వ్యక్తి ప్రతిష్ఠకు ఎలా భంగం కలిగించగలరు. అసలు ఆయన(రాహుల్) ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఆయనకు మాట్లాడటం తప్ప వినడం తెలియదు. ఎలాగైనా మోదీపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్న ఆయన ఆలోచన తిరిగి వారి పార్టీకే నష్టం కలగజేస్తోంది అని జైట్లీ విమర్శించారు.

రఫేల్ ఒప్పందంపై రాహుల్ చేసిన ఆరోపణలన్నీ అసత్యాలే అని, పైగా వాటి వల్ల మోదీ ప్రతిష్ఠ దిగజారిందని వారు భ్రమపడుతున్నారన్నారని జైట్లీ వ్యాఖ్యానించారు. పదవులను వంశపారంపర్యంగా వస్తున్న ఆస్తులుగా రాహుల్ కుటుంబం భావిస్తోందని ఆరోపించారు. మోదీ గొప్ప మాటకారి అన్న రాహుల్.. పరోక్షంగా తన నైపుణ్యాల మీద తనకున్న అపనమ్మకాన్ని బయటపెట్టుకున్నారన్నారు. 2014లో ఒక సాధారణ వ్యక్తి అఖండ విజయం సాధించి ప్రధాని పదవి చేపట్టడాన్ని అంగీకరించలేకపోతున్న కాంగ్రెస్.. అసూయతో రగిలిపోతుందని విమర్శించారు.

# మేలుకో ... వినియోగదారుడా మేలుకా

### *అక్షయ తృతీయ బంగారం వినియోగదారులూ బహుపరాక్ ! - మోసాలుంటాయి జాగ్రత్త !!*

లోకంలో మరీ ముఖ్యంగా మన దేశంలో పేద ధనిక తేడా లేకుండా అందరినీ ఆకట్టుకునేది ఏదైనా ఉందా అంటే అది బంగారమే. బంగారానికి అందుకే డిమాండ్ ఏనాటికీ తగ్గ లేదు. మరే వ్యాపార రంగంలోనూ లేనంత అవకతవకలు కూడా పసిడి వ్యాపారంలోనే జరుగుతున్నాయి. అక్షయ తృతీయ రోజున బంగారం ఆభరణాలు కొనుగోళ్లు సెంటిమెంట్ దృష్ట్యా ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయి. బంగారు వ్యాపారులు అక్షయ తృతీయ రోజు ప్రకటించే రాయితీలు, లక్కీడ్రా కూపన్‌లాంటి అకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోకూడదు. అక్షయ తృతీయ కావచ్చు, ఇతర సందర్భాల్లో కావచ్చు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ శనివారం పత్రికలు ప్రకటన విడుదల చేశారు.

హాల్ మార్క్ బంగారు ఆభరణంకు 4 గుర్తులుండాలి ...

- బిఐఎస్ చిహ్నం : వస్తువుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు ప్రభుత్వం నిర్దేశించిన స్థాయిలో ఉన్నది లేనిది పరిశీలించి నిర్ధరించడానికి ఏర్పడ్డదే భారతీయ ప్రమాణా సంస్థ (బిఎస్ఐ) బంగారు ఆభరణాలమీద బీఎస్ఐ లోగో తప్పని సరి. - బంగారంలో శుద్ధత తెలిపేది : బంగారంలోని శుద్ధతను క్యారట్‌లతో కొలుస్తారు.

ఏదైనా బంగారు ఆభరణం 24 కారెట్లతో చేసినదా లేదంటే 22 క్యారెట్లతో చేసినదా ఆ వివరం తెలపాలి.

ఇలా శుద్ధత తగ్గుతున్న కొద్దీ కారెట్ల విలువ తగ్గుతుంది. 916 శుద్ధత ఉన్నట్లయితే అది 22 కారెట్ల కింద వస్తుంది.

అలాగే 750 అయితే 18 కారెట్లు, 585కి 14 కారెట్లు ఉంటుంది. ఈ వివరాన్ని కూడా కొనుగోలుదారుడు స్పష్టంగా చూడగలిగేలా ఆభరణంమీద ముద్రించి ఉండాలి. ఇలా ముద్రించేది కార్ట్‌ను గ్రాములను కలిపి వేయాలి. ఉదాహరణకు 22 కె 916 అని ఉంటే ఆ ఆభరణం 22 కారట్ల బంగారంతో చేసినట్లు అర్థం.

- హాల్‌మార్కింగ్ సంస్థ గుర్తింపు చిహ్నం : బంగారు ఆభరణాల మీద హాల్‌మార్కింగ్ వేయడానికి దరఖాస్తు చేసుకున్న సంస్థల సామర్థ్యాన్ని పరిశీలించాక బిఐఎస్ ఆ సంస్థకు అనుమతి ఇస్తుంది. అలా ఏ సంస్థ హాల్ మార్కింగ్ చేసిందో ఆ వివరం కూడా స్పష్టంగా కనిపించేలా ఉండాలి. హాల్‌మార్క్ ఉన్నప్పటికీ ఒక్కోసారి బంగారంలో నాణ్యత కొరవడిందన్న ఫిర్యాదులు బిఐఎస్‌కు అందుతుంటాయి. అలాంటపుడు ఆ మార్క్ ఎవరు వేసిందీ పరిశీలించాక తదుపరి చర్యలు తీసుకునే వీలుంటుంది.- ఆభరణం గుర్తింపు సంఖ్య : ప్రతి ఆభరణానికి ఓ నెంబరు ఉండాలి. గుర్తింపు ముద్ర కూడా ఉండాలి. వాటిని బట్టి ఆభరణాలను సులువుగా పోల్చుకునే వీలుంటుంది.

**జాగ్రత్తలు ...**

- లీగల్ మెట్రాలజీ చట్టం & నియమావళి 9 (3) ప్రకారం ప్రతి జ్యూయలరీ షాపులో ఒక మిల్లీ గ్రాము ఖచ్చితత్వం (అక్యూరసీ) ఉన్న తూనిక యంత్రం ఉండాలి.
- సరైన బిల్లుతో పాటు బంగారం స్వచ్ఛతను తెలిపే ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి.
- ప్రతి జ్యూయలరీ షాపు ఇచ్చే రశీదులో నికర బరువు, స్వచ్ఛత, (క్యారటైజ్), నికర ధర, గ్రాము ధరమొదలగు వివరాలుండాలి.
- లీగల్ మెట్రాలజీ చట్టం సెక్షన్ 30, రూల్ 9 (4) ప్రకారం ... జ్యూయలరీ షాపు బిల్లులో స్వచ్ఛత (క్యారటైజ్)కు అనుగుణంగా బంగారం గ్రాము ధర ఉందో / లేదో వినియోగదారులు పరిశీలించాలి.
- కొనుగోలు చేసిన బంగారం ఆభరణానికి బిల్లు తీసుకోవాలి.
- తూనిక యంత్రంపై లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ సీల్ ఉందా ? లేదా, ఉంటే ట్యాంపరింగ్ జరిగిందా గమనించాలి.
- తరుగు పేరుతో కొన్ని జ్యూయలరీ షాపులు నగదు వసూలు చేస్తున్నాయి. ఏ చట్టంలోనూ తరుగు అనేది లేదు - 'వాల్యూ ఏడెడ్' పేరుతో ఇంకొన్ని జ్యూయలరీ షాపులు వినియోగదారుల నుంచి బంగారం నిఖర బరువుతో నిమిత్తం లేకుండా అదనంగా వసూలు చేస్తున్నాయి, దీనిని ప్రభుత్వం నిర్ధేశించలేదు.
- రాళ్లతో కూడిన ఆభరణాలు కొన్నపుడు ఆ రాళ్ల బరువును ప్రత్యేకంగా తూకం వేయమని వినియోగదారులు కోరాలి
- బంగారం దుకాణాల్లో వాడుతున్న ఎలక్ట్రానిక్ కాటాలు సరైనవో కావో ముందు చూసు కోవాలి. కాటాపై ఒక పక్క 'జి' మరోవక్క '0' ఉన్నపుడు మాత్రమే వస్తువులను తూకం వేయించాలి. బంగారు ఆభరణం తూకం, నాణ్యతలో తేడాలుంటే సమీపంలోని తూనికలు, కొలతల శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఇందుకు సంబంధించి ఉచిత సలహాలు, సూచనల కోసం 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖాఖీ దుస్తుల వెనుక వెన్నపూసలాంటి మనసు

### ఆపన్నులకు ఆసరా డీఎస్పీ ప్రసాద్

### సొంత శాఖతో పాటు బయటి వ్యక్తులకూ సాయం



అనకాపల్లిః అనకాపల్లి డీఎస్పీ డి. ప్రసాద్ ఆయన దారి మానవత్వం... నేరస్తుల విషయంలో ఎంత కఠినంగా ఉంటారో.. ఎవరికైనా ఆపద అని తెలిస్తే అంతే సహృదయతతో స్పందిస్తారు. కఠినత్వానికి చిహ్నంగా చెప్పుకునే ఖాఖీ దుస్తుల వెనుక వెన్నపూసలాంటి మనసు కూడా ఉంటుందని చెప్పడానికి డీఎస్పీ ప్రసాద్ వ్యక్తిత్వం నిలువుటద్దం. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆయన తన సొంత నిధులతో పోలీసు శాఖ తరపున స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. అలాగే సొంత శాఖలో సైతం హొంగార్డు మొదలు సీఐ స్థాయి అధికారుల వరకు ఎవరికి ఎలాంటి సాయం అవసరమైనా వెంటనే స్పందించి సాయం చేస్తారు. ఇదే సమయంలో విధినిర్వహణ విషయంలో ఆయన అంతే నీతి నిజాయితీలతో వ్యవహరిస్తారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎలాంటి పక్షపాత ధోరణి వహించకుండా నిక్కచ్చిగా విధులు నిర్వహించి సమర్థవంతమైన పోలీసు అధికారిగా అన్ని రాజకీయ పార్టీల ప్రశంసలు అందుకున్నారు. ఇలాంటి అధికారి అనకాపల్లి వంటి ప్రతిష్టాత్మక డివిజన్లో ఉండడం పట్ల అన్ని మండలాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజీని ఆదర్శంగా తీసుకుని ఆయన సూచనల మేరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విజయభానుకి తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ



విశాఖపట్నం: భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకు విశాఖ నగరంలోని కాన్వెంట్ జంక్షన్ వేదికైంది. శనివారం ఉదయం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. సుమారు 36 లక్షల రూపాయలతో ఈ విగ్రహాన్ని విశాఖ పోర్టు ఏర్పాటు చేసింది. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాన్వెంట్ కూడలిలో ఏర్పాటుచేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని పోర్టు ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు ఆవిష్కరించారు. పూర్తిగా కంచుతో తయారుచేసిన ఈ విగ్రహం ఎత్తు 16 అడుగులు. ఇందుకుగాను 3,500 కిలోగ్రాముల లోహాన్ని వినియోగించారు. విగ్రహ తయారీకి 17 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. దీంతోపాటు విగ్రహ ఏర్పాటుకు అవసరయ్యే నిర్మాణ పనులకు మరో 17 లక్షలు ఖర్చు చేశారు. ఈ విగ్రహాన్ని తెనాలికి చెందిన శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు నాలుగు నెలలపాటు శ్రమించి రూపొందించారు.

ఈ కార్యక్రమంలో విపిటి ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మాతృమూర్తి ఆరోగ్యమే సమాజానికి ఆరోగ్యం

- సెలెబ్రేట్ ది జాయ్ ఆఫ్ లైఫ్‌గా రన్‌కు నినాదం
- విశ్వప్రియ నుండి వైఎంసిఏ వరకు నృత్య పరుగు
- అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా వినూత్న రన్
- వయోబేధం లేకుండా తరలి రానున్న విశాఖ ప్రజలు, యువత, మహిళలు, కుటుంబాలు
- డాన్సథన్ క్రేజీ లుక్ విడుదల చేసిన వీ టీమ్ సిబ్బంది



విశాఖ సిటీః ఆరోగ్య వైజాగ్, ఆరోగ్య భారత్ అనే నినాదంతో ఇంతవరకు పాస్చాత్య దేశాలలో జరిగే అత్యంత వినోదభరిత ఆహ్లాదకర, వినూత్నమైన రీతిలో వీ టీమ్ వైజాగ్ డానాతోన్ అనే ప్రత్యేకమైన డాన్సింగ్ రన్‌ని విశాఖ వేదికగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి రన్ భారత దేశంలో మొట్టమొదటి సారి జరుగుతుందని , ఇది ఆరోగ్యం కోసం, ఆనందం కోసం ,కుటుంబం విలువలు మరియు మాతృమూర్తి ఆరోగ్యమే సమాజానికి ఆరోగ్యం అనే నినాదంతో నవ్వుతు, నృత్యం చేస్తూ అందరు పరిగెడుతుంటారని, ఇలాంటి సంగీత నృత్య పరుగుని ఇంత వరకు చూసి ఉండరని, ఇందులో ప్రత్యేక నృత్యాలు, ఫ్లాష్ మోబ్స్, జుమ్బా. పంజాబీ డీల్, తీన్మార్, డాన్స్ సెల్ఫీస్ వంటివి ప్రత్యేక ఆకర్షణ గ నిలుస్తాయని. విశాఖలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం వలన విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో పాటు, ఒక సరికొత్త అనుభూతుని పొందుతారు. అలాగే ఇది ఎటువంటి పందెం కాదు కనుక ప్రతి ఒక్కరు, వయో బేధం లేకుండా చిన్న, పెద్ద, అందరు వొచ్చి పాల్గొనేలా దీనిని రూపొందించారు. ఆదివారం ఉదయం 5:30 ప్రారంభం అయ్యే ఈ డాన్స్ తాన్ విశ్వప్రియ నుండి మొదలయ్యి వైఎంసిఎ వరకు చేరుకొని మళ్ళీ విశ్వప్రియకు చేరుకోవడంతో ముగుస్తుంది. ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం మరియు త్రాగే నీరు ఉచితంగా అందిస్తారు. పాల్గొనాలి అనుకునే వారు 9030598236 నంబర్లలో సంప్రదించవొచ్చు. మరెందుకు ఆలస్యం.. కేవలం బ్రెజిల్, అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో జరిగే ఈ వినూత్నమైన ఈవెంట్‌కు సిద్ధం అయిపోండి. ఐతే పాల్గొనేవారు, తప్పకుండ షస్ టీ-షర్ట్, ట్రాక్ పాంట్స్ తప్పకుండ వేసుకోవాలి.



## చదరంగంతో మెదడు మరింత పదును

### జిల్లా కలెక్టర్ కె.భాస్కర్

పెదవాల్తేరు : చదరంగం క్రీడతో మెదడు మరింత పదునెక్కుతుందని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ అన్నారు. సిరిపురం వుడా బాలల ప్రాంగణంలో 33వ వీఎమ్ఆర్‌డీఏ జాతీయ అండర్-13 బాలికల చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడలతోనే మానసిక ఉల్లాసం, తెలివితేటలు కలుగుతాయని అన్నారు. విశాఖ క్రీడలకు ఓ అందమైన నగరమనీ.. వాతావరణం, ప్రకృతి పరంగా అందంగా ఉంటుందని తెలిపారు. స్మార్ట్ సిటీ కావడంతో పరిశుభ్రతతో పాటు ప్రశాంత వాతావరణానికి విశాఖ నిలయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీఎమ్ఆర్‌డీఏ కమిషనర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి క్రీడలు విశాఖలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అండర్-13 చెస్ పోటీలు చాలా కీలకమని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ చెస్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శక్తి టీమ్ సేవలు విస్తరించాలి

- మహిళల రక్షణ కోసమే ఏర్పాటు
- నోడల్ ఆఫీసర్ జి. రవికుమార్



విశాఖ క్రైంః శక్తి టీమ్ సేవలు మరింత విస్తరించాలని, సాహసోపేతంగా ప్రవర్తించాలని రాష్ట్ర శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ జి. రవికుమార్ (ఇన్‌స్పెక్టర్ ) కోరారు. ప్రధానంగా రాష్ట్ర పోలీసు శాఖ మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన మహిళా బృందాలు చాకచక్యంగా వ్యవహరించి ఆకతాయిలు, ఆట కట్టించాలని కోరారు. రాబోవు రోజుల్లో శక్తి టీం పాత్ర భవిష్యత్‌లో సమాజంలో కీలకం అని తెలిపారు. ఒంటరి మహిళలకు రక్షణ విషయంలో ఇబ్బందికర వాతావరణం ఏర్పడితే వెంటనే అక్కడకు చేరుకుని వారికి రక్షణ కల్పిస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం మహిళా పోలీసు స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. శక్తి టీం నోడల్ ఆఫీసర్, మహిళా పోలీసు స్టేషన్ ఏసీపీ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే శక్తి టీం ద్వారా పలు ప్రాంతాల్లో నేరాలు అరికట్టామని, అదే స్ఫూర్తితో సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకయితాయి చేష్టలు, నియంత్రించి, మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైజెనింగ్ ఆఫీసర్, మహిళా సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. మల్లీశ్వరి, మహిళా ఎఎస్ఐఎస్ నాగలక్ష్మి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



బురుజుపేటః శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని హుండీలను తెరచి లెక్కించగా 37 రోజులకు అనగా తేది. 27-03-2019 నుండి తేది. 04-05-2019 వరకు హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు వివరాలు. నగదు : రూ.21,07,194/. బంగారంః కె.జీలు గ్రా.-మీ..గ్రా.. 000-101-100. వెండి 000-710-000.

ఇంతే కాకుండ విదేశీ ద్రవ్యం కూడా విరివిగా లభించింది.

పై హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఆర్. పుష్పనాథం, ధర్మకర్తల మండలి చైర్మన్ జె. ప్రసాద రావు, ధర్మకర్తలు బి. సత్యరూపవాణి, వి. రామూర్తి,జి. సత్యవతి, ఎన్. సత్తిరాజు కె. శ్రీనివాస శర్మ (ముఖ్య అర్చక) ఎక్స్ ఆఫీసియో మెంబర్ శివరావు రాజు, కార్యనిర్వాహణాధికారి, కురుపాం మార్కెట్, విశాఖపట్నం, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వి. రాంబాబు, ఎస్. సూర్యకుమారి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, నాగేశ్వర రావు, మేనేజర్, ఆంధ్ర బ్యాంక్ కొత్త రోడ్, విశాఖపట్నం , శ్రీ హరి సేవ, గోపాలపట్నం సభ్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





| Tariff | Non A/c. | A/c. |
|---|---|---|
| Single Occupancy | 600/- | 850/- |
| Double Occupancy | 800/- | 950/- |


### గంథంఅమావాస్య సందర్భంగా..

## సింహగిరికి పోటెత్తిన భక్తజనం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి వారి అలయానికి గంథం అమావాస్య పురష్కరించుకొని భారీగా భక్తులు పోటెత్తారు . ప్రతీయేడు అప్పన్న నిజరూపదర్శనానికి ముందరవచ్చే అమావాస్యను గంథం అమావాస్యగా జరుపుకోవడం పూర్వంనుంచి వస్తున్న ఆచారం ఈ ఆమావాస్యను పురస్కరించుకుని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మారుమూల ప్రాంతాలనుంచి ముందురోజే భక్తులు వాహనాల్లో కుటుంబ సమేతంగా తరలివచ్చి సింహాచలం చుట్టుప్రక్కల ప్రాంతాలలో చెట్లక్రింద బసచేసి వంటలు వండుకోని అప్పన్నకి సమర్పించి వారు తింటారు. అప్పన్న పుష్కరణిలో స్నానమాచరించి కాలినడకన దర్శనానికి బయలుదేరి స్వామికి గరిడీలతో భజనలు చేసుకొంటూ మెట్లమార్గం గుండా సింహగిరికి చేరుకుని మొక్కులు తీర్చుకొంటారు .

ఈ ఏడాది భక్తులు హాజరు అవడంతో సింహచలం ప్రధాన రహదారులు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల వాహనాలతో తొలి పావంచవద్ద పార్కింగ్ ప్రాంతమంతా వాహనలతో నిండిపోయింది. సింహాచలం చుట్టుప్రక్కల ప్రాంతాల చెట్లక్రింద భక్తులు వంటలు చేసుకొంటూ కనబడ్డారు. పుష్కరిణిరోడ్డు అడివివరం చుట్టుప్రక్కలప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఈ రద్దీతో సింహగిరిపై కేశఖండ న శాల, ప్రధాన క్యూలైన్లు, అన్నదానసత్రం, ఎటుచూసినా భక్తులతో కిటకిటలాడాయి . గతంతో పోలిస్తే భక్తులు కొంతవరుకు తగ్గారు. అందుకు ప్రధాన కారణం ఇటీవల విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఫొని తుఫాను ప్రభావం చూపడం భక్తులుకూడా ఆయాప్రాంతాలనుంచి ఎక్కువుగా వచ్చేవారు కావడంతో భక్తులు బాగా తగ్గారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com